

# తెల్దారుపల్లిలో సిపిఎం నేతలకు బ్రేక్

2లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



ప్రభాత వార్త

శుక్రవారం 02, సెప్టెంబర్ 2022 | 16 పేజీలు



## ఈ పాపం..

# ఎవరిది..?

**భద్రాచలం, ప్రభాతవార్త :** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని హిందువులు ఎంత ఆరాధ్యదైవంగా భావిస్తారో .. అంతే పవిత్రంగా భద్రాద్రి గోదావరి నదినీ గౌరవిస్తారు. గంగా, సింధూ నదుల తరువాత అత్యంత సుదీర్ఘప్రాంతం ప్రవహించే పొడవైనా నది గౌతమీనది. ఈ నదీ మహారాష్ట్రలోని నాసిక్‌దగ్గరలో త్రయంబకంలో అరేబియా సముద్రానికి 80 కిలోమీటర్ల దూరంలో జన్మించి తెలంగాణ రాష్ట్రంలో నిజామాబాద్ జిల్లా రేంజల్ మండలంలో కందకుర్తి దగ్గర ప్రవేశించి ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్,

2లో...

- పుణ్య గోదావరి... అపవిత్రం
- రామభక్తులకు అవమానం ...
- నాడు గోదావరి స్నానం సర్వరోగనివారణం..
- నేడు సకలరోగాల నిలయం
- గోదావరి అంటే పంచాయతీ అధికారులకు చులకన
- ఇరిగేషన్ శాఖకు నిర్లక్ష్యం ..?
- ఐటీసీ పీఎస్‌పీడీ కాలుష్యానికి నిలయంగా మారిన గోదావరి





2లో...

- హైద్రాబాద్ కేంద్రంగా దగాకోర్ కంపెనీలు
- వరంగల్ నుంచి ఆంధ్రాకు తరలిపోతున్న సీడ్‌లింగ్స్
- ఒక్కో మొక్క ఖరీదు రూ.1200 ?
- సబ్సిడీ తెలంగాణా సర్కార్‌ది : ప్రయోజనాలు టీఆర్ఎస్ పెద్దలవి
- అస్తవ్యస్తంగా నర్సరీ వ్యవస్థ
- రూ.కోట్ల అక్రమ సంపాదనలు

## పామాయిల్ మొక్కల మాటున

# నయవంచన

**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** పామాయిల్ మొక్కలకు విపరీతమైన గిరాకీ పెరిగిపోయిన నేపథ్యంలో ఇదే అదనుగా అనేక అక్రమాలు పేట్రేగిపోతున్నాయి. రైతు ఆతృతను ఆసరాగా చేసుకుని సీడ్‌లింగ్స్(ఆయిల్‌పాం ప్లాంట్లు) అమ్ముతామంటూ హైద్రాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న ఓ కంపెనీ దమ్మపేట మండలం జమేదారు బంజర్‌కు చెందిన కొందరు రైతుల్ని నిలువునా మోసం చేసింది. 9 మందికి పైగా బాధితులు ఈ కంపెనీ నయవంచనకు బలైపోయా రు. లక్షలాది రూపాయల సొమ్ముని పోగొట్టుకున్నారు. ఈ వార్తలో రెండు రకాల ప్రధాన అంశాలను ఈరోజు పాఠకుల ముందుంచుతున్నాం. ఒకటేమో పై వాక్యంలో చెప్పినట్లుగా మొక్కల పేరుతో మోసం కాగా.., రెండోది చాలా ముఖ్యమైన కుంభకోణం. అదేమంటే వరంగల్ జిల్లానుంచి ఆంధ్రాలోని అనేక ప్రాంతాలకు సీడ్‌లింగ్స్‌ని అత్యధిక ధరలకు తరలించి కోటానుకోట్లు కొల్లగొడుతున్న వయనం. ముందుగా హైద్రాబాద్ కంపెనీ నిర్వాకాన్ని చర్చిద్దాం.



2లో...

## పాఠశాలలో వెలగని పొయ్యిలు

-అర్ధాకలితో అన్నం కోసం ఎదురుచూస్తున్న చిన్నారులు

-ఉపాధ్యాయులు చేస్తున్న వంటను అడ్డుకున్న వర్కర్లు



## కొడవళ్ల..

# కోత

2లో...

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** స్వామికార్యం.. స్వకార్యం నెరవేర్చుకోవడానికి అధికార టీఆర్ఎస్ పార్టీ త్యాగాలకు సిద్ధమవుతోంది. తోక పార్టీలంటూ కొట్టేసిన నోటనే స్నేహగీతం ఆలపిస్తోంది. బిజెపి టార్గెట్‌గా కామ్రేళ్లతో కరచాలనానికి అధికార పారీతపహతహలాడుతోంది. మునుగోడు ఉప ఎన్నికలతో చిగురించిన ఈ స్నేహం రానున్న సాధారణ ఎన్నికల నాటికి మరింతగా బలపడబోతోంది. అదే జరిగితే ఉమ్మడి కమ్యూనిస్టులకు బలమైన పునాదులు ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అధికార పార్టీ ఆశావాహులపై ఈ పొత్తుల ప్రభావం తీవ్రంగా పడబోతోంది. నాలుగు స్థానాలకు తగ్గకుండా ఉభయ కమ్యూనిస్టులకు సీట్లు వదులుకోవాల్సి రానుండటంతో ఆయా స్థానాల్లో ఆశావాహుల రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారబోతోంది. చివరి నిమిషంలో టీఆర్ఎస్, కాంగ్రెస్ నడుమ పొత్తులు కుదిరినా ఆశ్చర్యం లేదని రాజకీయ విశ్లేషకు లు భావిస్తున్న తరుణంలో ఏడాది తరువాత జరగనున్న ఎన్నికలు నేతలను ఇప్పటి నుంచే నిద్రకు దూరం చేస్తున్నాయి.

మునుగోడు ఉప ఎన్నికలో అధికార టీఆర్ఎస్, ఉభయ కమ్యూనిస్టు పార్టీల నడుమ చిగురించిన స్నేహం రానున్న ఎన్నికల నాటికి మరింతగా బలపడబోతోంది. బిజెపిని ఎదిరించటానిని టీఆర్ఎస్ మినహా తమకు మరోదారి

- కారు పార్టీతో కామ్రేళ్ళ కరచాలనం
- మునుగోడుతో చిగురించిన స్నేహం
- రానున్న ఎన్నికల నాటికి బలపడనున్న బంధం
- అధికార పార్టీ ఆశావాహులకు పొత్తుల పొగ
- నాలుగు స్థానాలపై ఆశలు ఆవిరి
- సిట్టింగులకూ ఎసరు పెట్టబోతున్న ఎర్ర పార్టీలు
- పొత్తుపొడుపుతో అధికార పార్టీ నేతల్లో ఆందోళన



# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్

## ఎమ్మెల్యే హరిప్రియ, ఎమ్మెల్సీ తాతా మధు

*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ అందజేసి ఆదుకోవడం జరుగుతుందని ఇల్లందు ఎమ్మెల్యే బానోతు హరిప్రియ, ఎమ్మెల్సీ తాతామధు, ఇల్లందు మార్కెట్‌కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, ఎంపీపీబానోత్ సునీతలు స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ఆసరా పెన్షన్ లబ్దిదారులకు మంజూరు పత్రాలను, స్మార్ట్‌కార్డులను కామేపల్లి రైతు వేదికలో గురువారం మధ్యాహ్నం నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని లాంఛనంగా పంపిణీ చేశారు. మండల పరిధిలోని 24 గ్రామపంచాయితీలో 1421మంది లబ్దిదారులకు స్మార్ట్ కార్డులను మంజూరు పత్రాలను అందజేశారు. కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు కూడా చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం





జరిగిన సభలో వారు మాట్లాడుతూ....ఇప్పటికే రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం 40లక్షల మందికి ఆసరా పింఛన్లు మంజూరుచేసి అందజేసి ఆదుకోవడం జరుగుతుందన్నారు. నిరుపేదలకు, ఎవ్వరు లేని వారికి కూడా పింఛన్లు, బియ్యం పథకం ఎంతో భరోసానిస్తూ ఉందన్నారు. దసరా నుండి సొంత స్థలంలో ఇల్లు నిర్మించుకునేందుకు అవసరమైన నిధులను ప్రభుత్వం అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ సర్కార్ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎంకేసీఆర్ హాయాంలో చారిత్రాత్మక అభివృద్ధి జరుగుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని తెల్చిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, తహాశీల్దార్ జి.కృష్ణ, ఎంపీవో జీవీఎస్, ఏవో బి.తారాదేవి, మిషన్ భగీరథ, గ్రిడ్ ఏఈ ఎం.చిరంజీవి, సొసైటీ చైర్మన్లు తీర్ధాల చిదంబరరావు, ధనియాకుల హన్మంతరావు, సర్పంచులు ఏ.రామదాసునాయక్, జర్పల రామారావు, జె.లూసి, వర్క్ ఇన్స్పెక్టర్ అంజం రాజు, పంచాయితీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్, లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు.

# జేవీఆర్ ఓసీలో బొగ్గు ఉత్పత్తిపై సీఎండి సమీక్ష

*సత్తుపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో బొగ్గు టార్గెట్ వమేనేజింగ్ డైరెక్టర్ శ్రీధర్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేవీఆర్ ఓసీలో నిర్దేశించిన బొగ్గు లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సింగరేణి అధికారులను సీఎండి శ్రీధర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోరారు. కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ జేవీఆర్ ఓసీలో బొగ్గు టార్గెట్ మరియు ఉత్పత్తి వివరాలను సీఎండి శ్రీధర్‌కు వివరించారు. కొత్తగూడెం ఏరియా టార్గెట్ ఆగస్టు వరకు 51.14 లక్షల టన్నులకు గాను సాధించిన ఉత్పత్తి 43.76 లక్షల టన్నులకు (89శాతం). ఆగస్టు నెల టార్గెట్ 6 లక్షల 50 వేల టన్నులకు గాను 6 లక్షల 10 వేల టన్నులు బొగ్గు ఉత్పత్తి (94 శాతం) సాధించామని జిఎం రమేష్ వివరించారు. కొత్తగూడెం ఏరియాలో ఓసీలలో పనిచేస్తున్న కార్మికులకు, అధికారులకు రావాల్సిన బెన్‌ఫిట్స్ వారు అడగకుండానే



ఇవ్వడం జరుగుతుందని సీఎండీ శ్రీధర్ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులైనా త్వరగా తెప్పించేందుకు నేను కృషి చేస్తానని ఆయన అన్నారు. అదే విధంగా ఎన్టీఆర్‌నగర్, జలగం వెంగళరావునగర్, తదితర ప్రాంతాలలో బాంబ్ బ్లాస్టింగ్ వల్లదెబ్బతిన్న ఇళ్లను వీలైనంత త్వరగా రిపేర్ చేయించి అప్పగించాలని కోరారు. వేంసూరు రోడ్డు డైవర్షన్ త్వరగా చేపట్టి బొగ్గు ఉత్పత్తి చేయాలని సీఎండీని కోరడం జరిగింది. కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన లక్ష్యం సెప్టెంబర్ నెల మాసానికి రోజుకు 35 వేల టన్నుల బొగ్గు, రవాణా కావాల్సింది 37 వేల టన్నులు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికితీసుకురావాలని జీఎం రమేష్‌ను సీఎండీ శ్రీధర్ ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం ఆర్. నారాయణరావు, జేవీఆర్ ఓసీ, కిష్టారంఓసీ పీఓలు ఎ స్. వెంకటాచారి, నర్సింహారావు, ఏజీఎం వై. రఘురామ్‌రెడ్డి, వీకేఓసీ పీఓ ఎం. రమేష్, జీకే ఓసీ పీఓ వెంకటరామిరెడ్డి, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, శామ్యుల్ సుధాకర్ డీజీఎం, ఆంజనేయ శెట్టి డీజీఎం (ఎస్టేట్) , వి. వెంకటేశ్వర్లు డీజీఎం ఎస్టేట్, టి. రాజశేఖర్ డీజీఎం, సదానందం డీజీఎం , జేవీఆర్ ఓసీ, కిష్టారం మేనేంజర్‌లు వి. రామసుబ్బారెడ్డి, వెంకటేశ్వరరావు, ఐటి డి. నాగదీప, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, వెల్ఫేర్ అధికారులు సంధీప్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి



*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న పెన్షన్ వ్యతిరేక విధానాలకు నిరసనగా మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలతో కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి డిఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు పోరాడి సాధించుకున్న పెన్షన్ విధానాన్ని రద్దు చేసి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తీసుకొచ్చారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం వల్ల ఉపాధ్యాయ ఉద్యోగ లోకాలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైన స్పందించి కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గోవింద్రాల, పొన్నెకల్, ముచ్చర్ల గిరిజన ప్రభుత్వ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.నర్సింహారావు, వట్టికొండ శ్రీనివాసరావు, రమణ, కృష్ణానాయక్, శ్రీనివాస్‌చారి, స్వామి, రఘునాథ్, తులసీదాస్, ఉమాశంకర్, సుధాకర్, అన్నపూర్ణ, వసంత, మంజుల, పద్మ, వసంతదేవి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల పంచాయితీలో సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ ఆధ్వర్యంలో గురువారం ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలను నిర్వహించారు. స్ధానిక ప్రభుత్వ పాఠశాలల్లో, రహదారులకు ఇరువైపుల పిచ్చి మొక్కల నివారణకు, దోమల నియంత్రణకు మందును పిచికారీ చేశారు. అనంతరం మిషన్ భగీరథ పెపులైన్ మరమ్మత్తు పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సోసైటి చైర్మేన్ తీర్థాల చిదంబరరావు, పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్, పంచాయతీ సిబ్బంది అనంతరాములు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలను విజయవంతం చేయండి

*కామేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

కామేపల్లి మండల కేంద్రంలో ప్రజానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 13వ, వర్ధంతి కార్యక్రమంను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9.30గంటలకు నిర్వహించడం జరుగుతుందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి గురువారం తెలిపారు. మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ ప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నేరాలు-దారుణాలు

## పైనంపల్లి చెక్‌డ్యామ్ వద్ద యువకుడు గల్లంతు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

పైనంపల్లి గ్రామంలోని పాలేరు ఏరు పై గల చెక్‌డ్యామ్ నందు గురువారం మరికంటి గోపి (23) అనే యువకుడు స్నానానికి వెళ్ళి ప్రమాదవశాత్తు గల్లంతైనాడు. ఏటిలో స్నానం చేసేందుకు చెక్‌డ్యామ్ వద్ద నీటిలో దిగి ఈత కొడుతుండగా నీటి ఉధృతి పెరగడంతో వరదలో కొట్టుకు పోయాడని గ్రామస్తులు చెప్పారు. గల్లంతైన యువకుడు మరికంటి గోపి కోసం బంధువులు, గ్రామస్తులు సాయంత్రం వరకు గాలింపు చర్యలు చేపట్టినా ఆచూకి లభించలేదు.

## ప్రధానోపాధ్యాయుడిపై అట్రాసిటీ కేసు నమోదు



*కల్లూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పెద్దకోరుకొండి గ్రామంలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న నామా కృష్ణమూర్తిపై అదే పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న చదల సత్యవతి, సంఘసాని నిర్మలు గురువారం కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. హెచ్ఎం వివక్షత ధోరణలతో ప్రవర్తించడం, అమర్యాదంగా ప్రవర్తించడం, మరుగుదొడ్డి తాళం పగలగొట్టిన విషయంలో విద్యార్థుల ముందు అసభ్యకరంగా ప్రవర్తించడం, చేయెత్తి కొట్టబోవడం, రిజర్వేషన్ ద్వారా ఉద్యోగం పొందారని అవహేళనగా మాట్లాడటం తదితర విషయాలపై ఫిర్యాదు చేయగా సదరు ప్రధానోపాధ్యాయుడిపై ఎస్సీ, ఎస్టీ, ఎట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెంకటేష్ తెలిపారు.

## సీఈవో చింతల రాంబాబు మృతి



*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

భద్రాద్రికొత్తగూడెం జిల్లా పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో చింతల రాంబాబు మరణించారు. గత 4నెలలుగా జీతం లేక కుటుంబాన్ని పోషించలేక ఆత్మహత్య చేసుకున్నారు. పగలు, రాత్రి అనేక వెట్టి చాకిరి చేయించకొని సమయానికి జీతం ఇవ్వక పోవటం వలన మానసికంగా, ఆర్దికంగా క్రుంగిపోయి ఆత్మహత్య చేసుకున్నారు. దీనికి నిరసనగా బోనకల్ బ్రాంచి పరిధిలో గత సహకార సంఘాలు బోనకల్, ముష్టికఉంట్ల, రావినూతల, లక్ష్మీపురం, పెద్దబీరవల్లి, నారాయణపురం, సంఘాల సీఈవోలు, సంఘ సిబ్బంది అందరు కలిసి బోనకల్ సహకార సంఘం నందు మండేపూడి వెంకటేశ్వరరావు ఆద్వర్యంలో వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సహాకర సంఘం విధులను బహిష్కరిస్తూ నిరసన తెలిపారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

*తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

ఉద్యోగుల పాలిట శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలని పీఆర్టీయు మండల అద్యక్షుడు తూమాటి సుదర్శన్ అన్నారు. తిరుమలాయపాలెంలోని ఎంఆర్సీలో ఆ సంఘం ఆద్వర్యంలో గురువారం ఉపాద్యాయులు సమావేశమై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నూతన పెన్షన్ విదానాన్ని రద్దుచేయాలని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహాశీల్దార్ కార్యాలయం వరకు ఉపాద్యాయులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహాశీల్దార్ డి పుల్లయ్యకు వినపతిపత్రం అందజేశారు. కాగా తొలుత ఉపాద్యాయులు అందరూ సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిసూనత ఉదయం నుండి నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు.




## సీపీఐ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర సీపీఐ మూడవ మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా సమితి సభ్యులు నోముల రామిరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న సీపీఐ పార్టీ కార్యాలయంలో తాటిపూడి రమేష్ అధ్యక్షతన ఆ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం గురువారం జరిగింది. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ .. ఈ నెల 4,5,6,7 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే సీపీఐ రాష్ట్ర 3వ మహాసభలు విజయవంతం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు, పార్టీ శ్రేణులు ఇచ్చే పిలుపుకు పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆ పార్టీ నాయకులు బొందల రాంబాబు, మామిడి రాజు, పంపన అప్పలరాజు, తుర్రం రాజు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మహ్మద్ ఆకస్మిక పర్యటన

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ మహమ్మద్ అబ్దుల్‌జావేద్‌పాషా గురువారం మధ్యాహ్నం స్థానిక గిరిజన సంక్షేమ హస్టల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. హస్టల్లో విద్యార్థులకు అందుతున్న వసతులను ముందుగా హస్టల్‌లోని వంటగదిని పరిశీలించి వంటల రుచి చూశారు. అనంతరం హస్టల్ గదులను పరిశీలించి అక్కడ ఉన్న శుభ్రత సౌకర్యాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హస్టల్ వార్డెన్, విద్యార్థులతో మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర న్యాసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్నానాల గదిలలో ఉన్న కుళాయిలు లీక్ అవ్వడాన్ని గమనించిన న్యాయమూర్తి వాటిని వెంటనే బాగు చేయించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా జడ్జీ చెప్పి వాటిని రిపేరు చేయిస్తామని హెచ్ఎం ఎస్.సావిత్రి, వార్డెన్లు అనిత, ద్వారక తెలిపారు. ఈ అనంతరం సరోజిని మానవసేవ వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ రూపొందించినట్లు ఆయన తెలిపారు. అనంతరం భద్రాచలం న్యాయశాఖ ఉద్యోగి స్రవంతి న్యాయమూర్తి చేతులమీదుగా వృద్ధాశ్రమానికి 50 కిలోల బియ్యాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జీతో పాటుగా డీఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ శ్రీధర్, లీగల్ ఎయిడ్ అడ్వకేట్ ఎం.వీ.రమణ, జైలు లీగల్ ఎయిడ్ మెంబర్ డి.సంధ్య, కోర్టు సిబ్బంది కే.స్రవంతి, రమేష్, శ్రీకర్ పాల్గొన్నారు.



# చిరస్మరనీయుడు సివికే

### -ఎంఎల్ఏ పొదెం వీరయ్య

చర్ల ప్రభాతవార్త :



ప్రముఖ రంగస్థల కళాకారులు మానవతావాది సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతలచెర్వు వెంకటకృష్ణార్జునరావు(సివికే) చిరస్మరణీయుడని ప్రదేశ్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు స్థానిక శాసన సభ్యులు పొదెం వీరయ్య అన్నారు. గురువారం శైలజా విహార్‌లో తాండ్ర వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. వివాద రహితుడిగా మచ్చలేని నాయకుడిగా తుది శ్వాస వరకు అటు కళారంగానికి సేవ చేశారని కొనియాడారు. సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా ఉన్న ఆయన్ను నేను ఈ ప్రాంతం నుండి పోటీచేసిన తొలినాళ్లలో కలుసుకొని ఆయన సలహాలు, సూచనల మేరకు నడుచు కోవడం జరిగింది అన్నారు. ఈ దఫా జరగనున్న ఎన్నికల్లో కూడా ఆయన ఆశీర్వాదం తీసుకుందామని అనుకున్నా, దేవుడు ఆయన్ను తీసుకెళ్లడం చాలా బాధకరమైన విషయం అన్నారు. చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటులోను, తాలిపేరు ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆనాటి దివంగత ముఖ్యమంత్రి జలగం వెంగళరావును మెప్పించి ఇక్కడ ప్రాజెక్ట్ నిర్మాణానికి విశేష కృషి చేసారని అన్నారు. నాటి కృషి ఫలితంగా నేడు ఈ ప్రాంత భూములు సస్యశ్యామలం అయ్యాయని గుర్తుచేసారు. తండ్రి అడుగు జాడల్లో నడుస్తున్న సివికే తనయులు ఆయనకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. పెద్ద కుమారుడు తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ నాటక రంగంలో రాణించారని చిన్న కుమారుడు హైకోర్టు అడ్వకేట్‌గా సేవలందిస్తున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజానికంపై ఎంతో మక్కువ చూపించే సివికే మనకు భౌతికంగా దూరమైనా మన మనుస్సుల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సివికే మనుమరాలు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తిరునగరి జ్యోత్స్న, ఎంపిపి కోదండ రామయ్య, జడ్‌పిటిసి ఇర్పా శాంత, చింతూరి వెంకటరావు, శంకరమూర్తి, దొడ్డి తాతారావు, కంతయ్య, బండి చినరాము, నీలి నంద్, నల్లపు దుర్గాప్రసాద్, ప్రభుదాస్, శెట్టి సాంబశివరావు, తడికల లాలయ్య, పిఏసిఎస్ చైర్మన్ పరుచూరి రవికుమార్, ఇర్పంకి బాజ్జి, మాతా భద్రం, చీమలమర్రి మురళీ కృష్ణ పాల్గొన్నారు.

# మండపాల్లో కొలువైన విఘ్నేశ్వరుడు

### -వినాయక చవితి సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని అనేక గ్రామాలలో వినాయక మండపాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు మండపాల్లో కొలువయ్యాయి. చవితిని పురస్కరించుకుని విఘ్నేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నాలను తొలగించే వాడిగా, కళలకు శాస్త్రలకు అధిపతిగా, బుద్దికి జ్ఞానికి ఆధ్యుడిగా భావించి గణపతిని పూజిస్తుంటారు. ఏ పూజ చేసిన ప్రథమ పూజ గణపతికే దక్కుతుంది. విఘ్నాలను కట్టడి చేసే సాధనం చేతిలో పట్టుకుని, విరిగిన దంతం త్యాగానికి ప్రతీక. జపమాల జ్ఞానసమపార్జనకు పెద్ద చెవులు ముక్కులు వినే కరుణకు పొట్టపై నాగబంధం శక్తికి, కొండలినికి సంకేతం. ఎలుక వాహనం జ్ఞానానికి అన్ని జీవుల పట్ల సమభావం తెలిపే సంకేతం అని వేదపండితులు భక్తులకు వివరించారు. విఘ్నేశ్వర చరిత్ర, విఘ్నేశ్వరుని పట్టుకను భక్తులకు వివరించారు. మండలంలోని విఘ్నేశ్వరస్వామికి నవరాత్రులు జరిపించేందుకు గ్రామపెద్దలు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో వినాయక మండపాలను ఏర్పాటు చేశారు. దుమ్ముగూడెం గ్రామం వద్ద బ్రిటిష్ హయాంలో నుండి పూజలు అందుకుంటున్న వినాయక దేవాలయంలో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## 4వ తేదీన జరిగే బహిరంగ సభను జయప్రదం చేయండి

భద్రాచలం ప్రభాతవార్త :




4వ తేదీన జరిగే సిపిఐ మూడవ రాష్ట్ర మహాసభల సందర్భంగా శంషాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలోని పాలక ప్రభుత్వాలు ప్రజా సమస్యలు విస్మరించి పరిపాలన సాగిస్తున్నాయని కమ్యూనిస్టు పార్టీ మహాసభల ద్వారా ప్రజా సమస్యలపై భవిష్యత్తులో ఉద్యమాలు పోరాటం నిర్వహణకై మహాసభలు ద్వారా తీర్మానం చేసి మరిన్ని ప్రజా ఉద్యమాల నిర్వహణ కొరకు మహాసభ దోహదపడతాయని 4వ తేదీన జరిగే శంషాబాద్ బహిరంగ సభకు వందలాదిగా కార్యకర్తలు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నర్సింహులు, శ్రీరాములు, ఏఐవైఎఫ్ నాయకులు శివ, ఖాదర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు .. జీపీఎస్ పునఃరుద్దరించాలి

### -భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నిరసన

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపు మేరకు దుమ్ముగూడెం మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ .. పెన్షన్ ఉద్యోగి హక్కు .. భిక్ష కాదని, సీపీఎస్ రద్దు .. జీపీఎస్ పునఃరుద్దరించాలని నినాదాలు చేశారు. ఈ నెల 4వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీలో ప్రతి సీపీఎస్ ఉద్యోగి పాల్గొనాలని, సీపీఎస్ సమస్య తీవ్రతను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బి.రాజు, బీ.రవి, పీఆర్‌టీయూ ఉపాధ్యక్షుడు కారంపూడి దశరబాబు, ప్రధాన కార్యదర్శి పీహెస్టింగ్స్ వాసం ఆదినారాయణ, వర్సా వసంతరావు, వర్సా సీతయ్య, యం.సరియ, ఆర్.నాగరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఆసరా పెన్షన్ల లబ్దిదారులకు గుర్తింపు కార్డులు పంపిణీ

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

ఆసరా పెన్షన్లు భారీగా మంజూరు చేసి నిరుపేద కుటుంబాలకు ఆత్మబంధువుగా ముఖ్యమంత్రి కేసీఆర్ మారారని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్కతో కలిసి గురువారం రైతు వేదికలో మండలంలో కొత్తగా మంజూరు అయిన ఆసరా పెన్షన్లు లబ్దిదారులకు గుర్తింపు కార్డులను అందచేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ కమల్‌రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో 57ఏళ్ల నిండిన వారికి టీఆర్ఎస్ సర్కారు పింఛన్లు మంజూరు చేసిందని పేద కుటుంబాలకు అండగా నిలవాలని ఆసరా పింఛన్లు అర్హతకు వయో పరిమితిని65ఏండ్ల నుంచి 57ఏండ్లకు తగ్గిస్తూకేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఈ సంఖ్య 45.41 లక్షలకు పెరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 57ఏళ్ళునిండిన వారికివృద్ధాప్య పింఛన్లు



అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ నెరవేరిందన్నారు. తాజాగా దయాలసిస్ పేషెంట్‌లకు సైతం పింఛన్లు అందించాలని టీఆర్ఎస్ సర్కారు నిర్ణయం తీసుకుందని ఆ మేరకు వారికి కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 49వేల మందికి పైగా కొత్త పింఛన్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, జడ్పీటీసీ సభ్యులు మోదుగు సుదీర్‌బాబు, తహశీల్దార్ రావూరి



రాదిక, ఎంపీడీవో వేణుమాదవ్, మధుర మార్కెట్ కమిటీ చైర్మన్ చెప్పారు, బోనకల్ సర్పంచ్ భూక్యా సైదా,మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆర్ఐ లక్ష్మణ్‌నాయక్, బంధం శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ సభ్యులు బానోత్ కొండ, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్ష కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మోదుగుల నాగేశ్వరరావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు , లబ్దిదారులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు ఆత్మబంధువు కేసీఆర్

*చింతకాని,సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

నిరుపేద కుటుంబాలకు ఆత్మబంధువు కేసీఆర్ అని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు కొనియాడారు. చింతకాని రైతు వేదికలో నూతనంగా మంజూరైన ఆసరా పెన్షన్లను పంపిణీ చేశారు. రాష్ట్రంలో 57ఏళ్ళు నిండిన వారికి టీఆర్ఎస్ సర్కారు పింఛన్లు మంజూరుచేసిందని , పేద కుటుంబాలకు అండగా నిలవాలని ఆసరా పింఛన్ల అర్హతకు వయో పరిమితిని 65ఏండ్ల నుంచి 57ఏండ్లకు తగ్గిస్తూ కేసీఆర్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 57ఏళ్ళు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్లు అందిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ నెరవేరిందన్నారు. తాజాగా



దయాలసిస్ పేషెంట్‌లకు సైతం పింఛన్లు అందించాలని టీఆర్ఎస్ సర్కారు నిర్ణయం తీసుకుందని ఆ మేరకు వారికి కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు.

**అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోండి.... భట్టి**

57ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఆసరా పెన్షన్‌కి అర్హులని ఇంకా మిగిలిన వారందరూ ఆసరా పెన్షన్‌కు ధరఖాస్తు చేసుకోవాలని సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ ఫలాలను సద్వినియోగంచేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తెల్లూరి శ్రీనివాసరావు, తహశీల్దార్ మాలోతు మంగీలాల్, ఈవోఆర్డీ మల్లెల రవాంద్రప్రసాద్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, జడ్పీటీసీ సభ్యులు పర్స గాని తిరుపతికిషోర్, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు పెంట్యాల పుల్లయ్య, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఎనిమిదేళ్ళ పాలనలో అభివృద్ధిశూన్యం

## భట్టి సమక్షంలో టీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరికలు

*చింతకాని, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

8ఏళ్ళ టీఆర్ఎస్ పాలనలో అభివృదినద శూన్యమని సీఎల్పీ నాయకులు మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రామకృష్ణాపురం టీఆర్ ఎస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు విక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ తీర్థం శుక్రవారం పుచ్చుకున్నారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి



కాంగ్రెస్ కండువా కప్పి సగర్వంగా ఆహ్వానించారు. అనంతరం భట్టి మాట్లాడుతూ..... ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఎవ్వరు అధైర్య పడాల్సి న అవసరం లేదని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అద్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు కన్నబోయిన గోపి, యువత అద్యక్షులతు బందెల నాగార్జున, సీనీయర్ నాయకులు తిరుపతి గోవిందరావు, కొప్పుల గోవిందరావు, నాయకులు మరీదు నరేష్, గాదె రామారావు, అంజయ్య, తూము కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా రైతు డిమాండ్స్ డే

*చింతకాని, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

రైతాంగం ఎదురుకొంటున్న సమస్యలు పరిష్కారం కోరుతూ రైతు సంఘం ఆద్వర్యంలో రాఘవాపురం,కోదుమూరు, బస్వాపురం, నేరడ, నాగిలిగోండ, ప్రొద్దుటూరు గ్రామాలలో డిమాండ్‌నస డే కార్యక్రమంలో భాగంగా రైతు సంఘం జెండాలను ఆవిష్కరించారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ దేశంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్య పరిష్కారం కోసం కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఒక స్పష్టమైన ప్రణాళికను రూపొందించి రైతులను ఆదుకోవాలన్నారు. వ్యవసాయ రంగం రోజురోజుకి రూపొందించి రైతులను ఆదుకోవాలన్నారు. వ్యవసాయ రంగం రోజురోజుకి సంక్షోభంలోకి నెట్టివేయబడుతుందని, పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు అప్పుల ఊబిలో చిక్కుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారనివాపోయారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం వ్యవసాయ ప్రణాళికను రూపొందించి నిధులను కేటాయించా లన్నారు. ఈ కార్యక్రమంలో ఏపూరి రవీంద్రబాబు, కూచిపూడి రవి, అబ్బురి మహేష్, షేక్ దస్తగిరి, మార్గం శ్రీనివాసరావు, తాళ్ళపల్లి అజయ్‌కుమార్, కొద్దు మూరు సర్పంచ్ నక్కనబోయిన సుజాత, కృష్ణ, ఎంపీటీసీనారపోగు హేమ, చల్లమల అనిల్, మట్టా రవి, నర్సి ంహారావు, జాన్, కోటయ్య పాల్గొన్నారు.

## నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయండి

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*



కేంద్ర ప్రభుత్వం 2004లో ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఉపాద్యాయ సంఘాల ఆద్వర్యంలో మద్యాహ్న భోజన సమయంలో పాఠశ్శాలల ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. టీఎస్ యుటీఎఫ్ కోశాధికారి వల్లంకొండ రాంబాబు, పీఆర్టీయు నాయకులు సీహెచ్ రవి మాట్లాడుతూ..... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుంటిసాకులు చెబుతూ సీపీఎస్ విధానాన్ని రదు చేయకుండా కాలయాపన చేస్తున్నామనిఉద్యోగులు,ఉపాద్యాయుల పాలిట శాపంగా మారినసీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమాల్లో టీఎస్ యుటీఎప్ మండల అద్యక్షులు బిప్రీతం, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ, కె రమేష్, పి గోపాలరావు, చంద్రప్రసాద్, పదాబాబు, ఎ పుల్లారావు, పీఆర్టీయు నాయకులు సుజాత, రామ్మోహన్, బంధం వెంకన్న, టీపీటీఎప్ నాయకులు రమేష్, రవి,కిరణ్, రామరాజు, టీటీఎప్ నాయకులు ఎల్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




## పిల్లల పోషణస్థితిని గుర్తించాలి

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

రెండుసంవత్స రాలు వచ్చువరకు తల్లిపాలను కొనసాగిస్తూ సంతులిత ఆహారాన్ని అందించాలని ఆమె తెలిపారు. ప్రతి నెల పిల్లల యొక్క ఎత్తులు, బరువులు తీయించి పిల్లల పోషణ స్థితిని గుర్తించాలన్నారు. 6నెలలు నిండిన తర్వాత నుంచి అంగన్వాడీ సెంటర్‌లలో లభించే బాలామృతంను జావబాగచేసి తినిపించాలని దానిలో అనేక రకాలు పోషక విలువలు ఉన్నాయన్నారు. 9నెలలు నిండిన తర్వాత అరటి,బొప్పాయి, యాపిల్ వంటి పండ్లను తినిపించవచ్చునని,గుడ్డు,పాలు,నెయ్యి పిల్లలకు అందించాలని తద్వారా పోషకాహార లోపం నుండి పిల్లలను కాపాడవచ్చునని తెలిపారు. పోషఖాహర లోపం వల్ల పిల్లల ఎదుగుదల లోపించడమే కాకుండా జ్ఞాపకశక్తినికూడా కోల్పోతారనిమిరాస్మస్, క్యాషియార్కర్ వంటి రోగాల బారిన పడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి,వైస్ ఎంపీపీ రమేష్, ఉప సర్పంచ్ రాఘవ, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, నాగమణి, శిరిష, ప్రసూనాంబ, రాణి, విజయలక్ష్మీ, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాయకుడి పూజలు



*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

గణపతి నవరాత్రులను పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో వేడుకలను గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. మండలంలో 22 గ్రామాలలో 67విగ్రహాలను ఆయా గ్రామాల భక్తులు ఏర్పాటు చేశారు. 2వ రోజు గణనాధునికి ఘనంగా పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు భక్తి శ్రద్దలతో పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ వారు భక్తులకు తీర్ధప్రసాదాలను ఇచ్చారు.

## కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి జన్మదిన వేడుకలు

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*



కలకోట సొసైటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కర్నాటి రామకోటేశ్వరరావు జన్మధిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అద్యక్షుడు గాలి దుర్గారావు, డీసీసీ కార్యదర్శి పైడిపల్లి కిషోర్‌కుమార్, జడ్పీటీసీ మోదుగు సుదీర్‌బాబులు కేక్ కట్ చేసి రామ కోటేశ్వరరావుకి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పకట్లపాలెం సర్పంచ్ యర్రంశెట్టి సుబ్బారావు, ఎస్సీ సెల్ అద్యక్షుడు మారుపల్లి ప్రేమ్‌కుమార్, బీసీ సెల్ అద్యక్షుడు కందుల పాపారావు, యూత్ కాంగ్రెస్ నాయకులు భూక్యా బధ్రునాయక్, బూత్ ఏరియా కో ఆర్డినేటర్ జెట్టం పుల్లారావు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన డిమాండ్స్ డే

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*



బ్రాహ్మణపల్లిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆద్వర్యంలో డిమాండ్స్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జెండాను తెలంగాణ సాయుధ పోరాట యోధులు పారుపల్లి రాఘవులు ఆవిష్కరించారు. రైతు సంఘం మండల నాయకులు పారుపల్లి నర్సి ంహారావు, సీపీఐ నాయకులు యంగల ఆనందరావు, గుడిద కృష్ణ, కొంగర కృష్ణయ్య, కొంగర నాని, మందడపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏజీఎం పర్సనల్‌కు ఘన సన్మానం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*

పదవీ విరమణ చేస్తున్న ఏజీఎం పర్సనల్ వెంకటేశ్వరరావును కార్పోరేట్ పర్సనల్ విభాగం అధికారులు ఘనంగా సన్మానించారు. హెడ్డాఫీస్‌లో ఏజీఎం పర్సనల్‌గా గత 32 సంవత్సరాలుగా పనిచేస్తూ గురువారం పదవీ విరమణ చేస్తునన వెంకటేశ్వరరావును జీఎం పర్సనల్ ఆనందరావు ఆధ్వర్యంలో సన్మానించారు. శాలువ కప్పి సత్కరించారు. జ్ఞాపికలను అందజేశారు. అదే విధంగా డిప్యూటీ సూపరింటెండెంట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన శ్రీనివాసచారీని కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈఫ్ సెక్యూరిటీ ఆఫీసర్



హనుమంతరావు, డీజీఎం పర్సనల్ కవితా నాయుడు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సోమిరెడ్డికి పదవీ విరమణ సన్మానం

*కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



టీబీజీకేఎస్ కార్పోరేట్ ఉపాధ్యక్షుడు ముప్పాని సోమిరెడ్డి గురువారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ అఫ్ సెక్యూరిటీగా పనిచేస్తున్న హనుమంతరావు ఆధ్వర్యంలో సోమిరెడ్డిని సన్మానించి శాలువ కప్పి సత్కరించారు. కార్మిక సంఘ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటూ కార్మికులకు ఎందరికో సేవలందించారని కొనియాడారు. అదే విధంగా తన సర్వీస్ కాలమంతా అందరితో మృదు స్వభావంతో కలిసి మెలిసి పనిచేస్తూ సౌమ్యుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు. చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్‌రాజు, ఎస్ఎస్‌వో జాకీర్ హుస్సేన్, వేణుమాధవ్‌లు పాల్గొన్నారు.

## ప్రతీ ఒక్కరి జీవితంలో వెలుగులు నిండాలి

*కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



విఘ్నాలు తొలగి ప్రతీ ఒక్కరి జీవితంలో ఆనందాలు తలతూగాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. వినాయక చవితిని పురస్కరించుకొని బుధవారం జిల్లాలోని గణపతి నవరాత్రి ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు గణనాథులను దర్శించుకున్నారు. మధురబసేత్తులోని శ్రీ లక్ష్మీగణపతి మందిరంలో ఏర్పాటు చేసిన గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సాయి, తాడూరి అరుణ్; హరికృష్ణ, లింగేష్, నర్సయ్యలు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడికి పూజలు చేసిన ఎడవల్లి

*లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



మండలంలోని శేషగిరినగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ప్రత్యేక పూజలు చేసి వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి మల్లికార్జున్, ఆంతోటి పాల్, చావా వీరయ్య చౌదరి, కొప్పుల రమేష్, మాగం నరేష్, కొండపర్తి లక్ష్మయ్య, సురేష్, రవి, రామస్వామి, శ్రావణ్, మురారి, ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## వైద్యఆరోగ్యశాఖ నిర్లక్ష్యాన్ని నిలదీసిన వైఎస్సార్‌టీపీ నాయకులు

*కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సివిల్ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు , మృతులకు సంబంధించిన నిర్లక్ష్యం విషయంలో పూర్తి బాధ్యత డైరెక్టర్ గడల శ్రీనివాసరావు, రంగారెడ్డి డీఎంహెచ్‌వో స్వరాజ్యలక్ష్మీలు వహించాలని వైఎస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్రనాయకుడు, నియోజకవర్గ ఇంచార్జి నరాల సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... హెల్త్ డైరెక్టర్‌గా గడల శ్రీనివాసరావు 2018లో బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి ఈ రోజు వరకు ఎప్పుడు కూడా ఏ కార్యక్రమం జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో ఒక్క సమీక్షా సమావేశం కూడా నిర్వహించలేదని, ఫ్యామిలీ ప్లానింగ్ పూర్తిగా డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ప్రోగ్రాం ఆయన కేవలం డిప్యుటేషన్‌లు ఇవ్వడం, విజిలెన్స్ కేసులు తప్పితే వేరే పని లేదని, జిల్లా పర్యటనలు అసలు లేవని ఆరోపించారు. ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాయకులు దారావత్ మురళి, సలీం, పాల్గొన్నారు.

## నాటి అమరుల త్యాగాలను మరవొద్దు

*కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



నాటి అమరవీరుల త్యాగాలను మరవద్దని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా, వర్కర్స్ యూనియన్ నాయకయులు శేషయ్యలు అన్నారు. గురువారం శేషగిరిభవన్‌లో రామనాథం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ తొలితరం కమ్యూనిస్టు సర్వదేవభట్ల రామనాథం అని అన్నారు. గుత్తుల సత్యనారాయణ, వంగా వెంకట్, నాగేశ్వరరావు, సుధాకర్, చంద్రయ్య, బొల్ల తిరుపతి, అణ్యం లక్ష్మీనారాయణ, భూక్యా దస్రు, జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, సత్యనారాయణచారీలు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన టీబీజీకేఎస్ నాయకులు

*కొత్తగూడెం సింగరేణి, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



సింగరేణి కొత్తగూడెం ఏరియా పీవీకే 5బీ మైన్‌కు వెళ్లే దారిలో రోడ్డుకు ఇరువైపులా చెట్లు ఏపుగా పెరగడంతో విధులకు వేళ్లే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ విజ్ఞప్తి మేరకు ఏజీఎం సివిల్ సూర్యనారాయణ బ్లేడ్ ట్రాక్టర్‌ను ఏర్పాటు చేయించి పనులు చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూసన వీరభద్రం, చిలక రాజయ్య, గోపు కుమార్, మురాద్, చెరిపల్లి నాగరాజులు పాల్గొని పనులను పరిశీలించారు.




## మాజీ సర్పంచ్ మృతి

*చంద్రుగొండ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



చంద్రుగొండ పంచాయతీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పకీర్‌రెడ్డి(93) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. చంద్రుగొండ సర్పంచ్‌గా రెండుసార్లు సేవలందించారు. ఆయన మృతితో మండలంలోని వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు హాజరై ఆయన మృతదేహాన్ని సందర్శించిపూలమాల వేసి నివాళులర్పించారు.

## మండల ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ అధ్యక్షుడిగా ఆసీఫ్

*చంద్రుగొండ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*




నూతన ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మండల అధ్యక్షుడు ఎన్నుకున్న సందర్భంగా గురువారం స్థానిక లక్ష గార్డెన్స్‌లో సమావేశం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ లేబర్ ఇన్సూరెన్స్ ఆఫీసర్ ఎండీ షరీపుద్దీన్ , జిల్లా అధ్యక్షుడు ఎండీ షరీఫ్‌లు పాల్గొని మండల నూతన కమిటీని ప్రకటించారు. కార్మిక సంక్షేమ పథకాలు గురించి లేబర్ ఇన్సూరెన్స్ ఆఫీసర్ వివరించారు. మండల అధ్యక్షుడిగా ఆసీఫ్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కంనకండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దారా బాబు, ఉప సర్పంచ్ బాబురావు, ప్రధాన కార్యదర్శిగా వీరేంద్ర, గౌరవ సలహాదారులుగా వెంకటాచారీ, భాస్కర్, రమేష్, ఎస్‌కే నజీర్, లక్ష్మణ్‌లను ఎన్నుకున్నారు.



## స్వామి విశ్వనాథన్ కమిటీ సిఫార్సుల మేరకు ధరలు నిర్ణయించాలి

*జూలూరుపాడు, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*

డాక్టర్ స్వామి విశ్వనాథన్ కమిటీ సిఫార్సుల మేరకు మద్దతు ధరలు నిర్ణయించాలని రాష్ట్ర కార్యదర్శి చంద్ర నరేంద్రకుమార్ అన్నారు. జూలూరుపాడు మండల కేంద్రంలో రైతుసంఘం జెండాను ఆయన ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా అఖిలభారత కిసాన్ సభ ఏఐకేఎస్ ఆధ్వర్యంలో రైతాంగ సమస్య పరిష్కారం కోసం, డిమాండ్లలో భాగంగా పలు కార్యక్రమలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం పేదల నడ్డి విరిచేలా నిత్యావసరాలు జీఎస్టీని పెంచడంతో అందరిపై మరింత భారం పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గుండెపిన్ని వెంకటేశ్వర్లు, కంపసాటి నాగేశ్వరరావు, మధుసూధన్‌రావు, తాతా నరసింహారావు, కొండా వీరయ్య, బదుగు వీరస్వామి, గోపాలరావు, కొండా అచ్చయ్య, అనుమల అశోక్‌లు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

## ఆసరా లబ్దిదారులకు కార్డుల పంపిణీ

*గుండాల, సెప్టెంబరు 1 ప్రభాతవార్త :*

మన రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్, టిఆర్‌యస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. మండలంలోని రైతు వేదికలో గురువారం ఎంఎల్ఏ 407 మంది ఆసరా పెన్షన్ లబ్దిదారులకు కార్డులు అందజేసారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ సిఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ఎల్లప్పుడూ ముందుంటాడన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 46 వేల మందికి పెన్షలు ప్రభుత్వం ఇస్తున్నట్లు స్పష్టంచేసారు. వృద్దులు, వితంతువులు, దివ్యాంగులు,ఒంటరి మహిళలలు, బీడి



కార్మికులు, గీతకార్మికులకు దేశంలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగులకు 3016, ఇతరులకు 2016 రూపాయల చొప్పున మన రాష్ట్రంలో పెన్షన్‌లు అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో కులమతాల అతీతంగా జనరంజక పాలన అందిస్తున్న కేసీఆర్‌ను ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని సంక్షేమం, అభివృద్ధి సమపాళ్ళలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం 57 ఎండ్లు నిండిన వారికి పెన్షన్ ఇవ్వడం సతోషించదగ్గ విషయమన్నారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం అభివృద్దిలో మరింత ముందుకు వెళుతుందని అన్నారు. అనంతరం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. మండలంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని పిడియస్‌యు మండల కార్యదర్శి భూక్యా సతీష్‌కుమార్ ఎంఎల్ఏకు పలు డిమాండ్స్‌తో కూడిన మెమోరండాన్ని అందజేసారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రామక్క, ఎంపిపి ముక్తి సత్యం, సర్పంచ్ కోరం సీతారాములు, ఎంపిటిసిలు సంధాని, కృష్ణారావు, ఎంపిడివో సత్యనారాయణ, తసీల్‌దార్ వివిధ శాఖల అధికార్లు, టిఆర్‌యస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**టిఆర్‌యస్ పార్టీలో చేరికలు :** మండలంలో వివిధ పార్టీలకు చెందిన వారికి ఎంఎల్ఏ, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. టిఆర్‌యస్ పార్టీపట్ల ప్రజలకు రోజురోజు అభిమానం పెరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న టిఆర్‌యస్ పార్టీ పట్ల ప్రజాదరణ పెరగడంపట్ల సంతోషం వ్యక్తంచేసారు.

# ఉచితల పేరిట పింఛన్లను రద్దు చేసే కుట్ర

## పింఛన్లు ఉచితం కాదు...

## సామాజిక బాధ్యత

## కొనుగోళ్ళపై చెల్లించిన పన్నులనే

## పింఛన్లుగా ఇస్తుండ్రు

## పించన్ల పంపిణీలో సీఎల్పీ నేత

## భట్టి విక్రమార్క వెల్లడి

*బోనకల్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

ఉచితల పేరిట సామాజిక పించన్లను రద్దు చేసే కుట్రకు కేంద్రంలోని రాజకీయ పార్టీ తెర తెరలేపిందని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అన్నారు. గురువారం బోనకల్ మండలంలో సామాజిక పించన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... పించన్లు ఇవ్వడం ప్రభుత్వ పథకం కావొచ్చు. కాని ఉచితంగా



ఇచ్చేదికాదు...వారి శ్రమకి ప్రభుత్వాలు ఇచ్చేటువంటి కూలీ అని సంగతి ఉచితాలపై మాట్లాడుతున్న నాయకులు, సుప్రీం కోర్టులో చర్చ పెట్టిన కేంద్ర రాజకీయ నాయకులు గ్రహించాలన్నారు. దేశ అభ్యున్నతికి సమాజ హితం కోసం సమిష్టిగా పని చేసి ప్రభుత్వాలకి బడ్జెట్ రూపేణాదాయం సమకూర్చేటువంటి ప్రజలకోసం చేసేప పని కూడా ఉచితం కిందకి రాదన్నారు. ఉచితంగా ఇస్తున్నామని ఎవ్వరూ భావించిన అధి కరెక్టు కాదని స్పష్టం చేశారు. ఉద్యోగస్తులు, ప్రజలు ఎవరైన మూహా తెలిలినప్పటి నుంచి కొనుగోలు చేసే ప్రతి వస్తువు మీద ప్రత్యక్షంగా, పరోక్షంగా పన్నుల రూపేణా ప్రభుత్వానికి ఆదాయం ఇచ్చిన వారికి వయస్సు మళ్లిన తర్వాత తిరిగి వారి జీవన భృతి కోసం ప్రభుత్వం ఫించన్ల రూపంలో ఇస్తున్నందన్నారు. రెక్కల కష్టంతో సంపాదించిన సొమ్ముతో కొనుగోళ్ళ ద్వారా దశాబ్దాలుగా పన్నుల రూపేణా చెల్లించిన కష్టజీవుల ఆదాయాన్ని తిరిగి ప్రభుత్వాలు పించన్ల రూపంలో ఇస్తున్నాయన్నారు. ఉచితాలపై సుప్రీం కోర్టులో ఇటీవల తీవ్రంగా చర్చ నడుస్తుందన్నదని గుర్తు చేశారు. దీనిపై పార్లమెంట్‌లో చర్చపెట్టి ఉచితాల పేరిట సంక్షేమ పథకాలు, పించన్లను రద్దు చేయాలనే కుట్ర చేస్తున్నాయని తెలిపారు. పించన్లు ఉచితం కాదు. వారు కట్టిన పన్నులనే వయస్సు మళ్ళిన తర్వాత వారి జీవన భృతి కోసం ప్రభుత్వాలు ఇస్తున్నాయన్న విషయాన్ని గ్రహించాలన్నారు. 100రోజుల పని కూడా ఉచితం కాదన్నారు. వలసలు నివారించి ఉపాధి కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చట్టబద్దంగా తీసుకువచ్చినపథకమన్నారు. 100రోజుల పనిలో కూలీలు శ్రమటోడ్చి పనిచేస్తేనే డబ్బులు ఇస్తున్నారని దీనిని ఉచితం క్రింద పరిగణించడం సరికాదన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయండి

## -ఎమ్మెల్యేకు సీఐటీయూ వినతి

*చర్ల, ప్రభాతవార్త :*

గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చే విధంగా ఎమ్మెల్యేలు రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీయాలని సీఐటీయూ తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు చర్లలో భద్రాచలం ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కే.బ్రహ్మాచారి మాట్లాడుతూ .. మల్టీపర్పస్ విధానం వల్ల కార్మికులను ప్రభుత్వం బానిసల్లా చూస్తుందని విమర్శించారు. మల్టీ పర్పస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, కారోబార్లు బిల్ కలెక్టర్లు డ్రైవర్లకు ప్రత్యేక స్టేటస్ గుర్తింపును ఇచ్చి వారి వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో, గోదావరి వరదల సమయంలో పంచాయతీ కారనఇమకులు ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేశారని వారి సేవలకు తగిన గుర్తింపు ప్రభుత్వం ఇవ్వడం లేదని సీఐటీయూ విమర్శించింది. పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ మండల కార్యదర్శి కళ్యాణ్ నాయకులు ప్రేమ్, ఉమా బాలకృష్ణ, తిరుపతిరావు, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజేష్, తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసాయి మందిరంలో గణపతి పూజా కార్యక్రమం

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త :*

జూనియర్ కళాశాల సెంటర్లోని శ్రీసాయినాధుని మందిరములో విగ్నేశ్వర పూజా కార్యక్రమం నిర్వహించారు. మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సాయి మందిరంలో మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల



రమేష్, సభ్యులు వెంకటేశ్వరరావు, సాయి మందిరానికి విచ్చేసిన భక్తులు పాల్గొన్నారు.

# ఇల్లెందు ఏరియాలో 82 శాతం బొగ్గు ఉత్పత్తి

*ఇల్లెందు, ప్రభాతవార్త :*



సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఆగస్టు 2022 నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. గురువారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 3.56 లక్షల టన్నులకు గాను 2.91 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి మొత్తం 82 శాతంలో ఏరియా నిలిచిందన్నారు. అలాగే 2.62 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.31 లక్షల టన్నుల బొగ్గు రోడ్డు మార్గం దావ్రా మొత్తం 2.94 లక్షల టన్నుల బొలగ్గు బట్వాడా చేయడం జరిగిందని తెలిపారు. ఆగస్టు నెలలో 71 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని తెలిపారు. వర్షాల ప్రభావంతో ఇల్లెందులోని జేకే-5 ఓసీలో 280 మిల్లీమీటర్ల వర్షం నమోదు కావడంతో 5 రోజుల పాటు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం కలిగిందని 111 పని గంటలు నష్టపోయామని జీఎం వెల్లడించారు. టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఉపరితలగని-2లో 294 మిల్లీ మీటర్ల వర్షం నమోదు కావడంతో 11 రోజులు ఉత్పత్తికి ఆటంకం కలిగిందని, 263 పనిగంటలు నష్టం జరిగిందని జీఎం తెలిపారు. రక్షణతో కూడి బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు ఉద్యోగులను, సూపర్వేజర్లను జీఎం ప్రత్యేకంగా అభినందించారు. విలేకరుల సమావేశంలో డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఏజీఎం (ఐఈ) ఎం.గిరిధరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు : ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



ఉద్యోగాలు ఇప్పిస్తామని మాయమాటలు చెప్పే వ్యక్తులను నమ్మి మోసపోవద్దని, ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వినీత్ అన్నారు. ఉద్యోగాల కోసం ఎదురుచూసే యువత అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకొని ఇప్పటికే కొంత మంది వ్యక్తులు ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి సులభంగా వారిని మోసం చేస్తున్నారని, అలాంటి వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే ఉద్దేశంతో తమ వద్దకు వస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఈ విధమైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై పాల్పడే వ్యక్తుల గురించి ఎవరికైనా తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# నేడు ఎమ్మెల్యేచే పెన్షన్‌ల పంపిణీ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని నూతనంగా మంజూరు అయిన వివిద రకాల పెన్షన్ లబ్ధిదారులకు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య చేతులమీదుగా శుక్రవారం పంపిణీ చేయనున్నట్లు దుమ్ముగూడెం ఎంపీడీవో చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల రెండవ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు మండల ప్రజాపరిషత్ మండపంలో నూతన ఆసరా పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు. మండలంలోని నూతనంగా వివిధ రకాల ఆసరా పెన్షన్‌లు 1552 మంది లబ్ధిదారులకు మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# బ్రిలియంట్ విద్యార్థులకు అభినందనలు

*సారపాక, ప్రభాతవార్త :*

ఇటీవల విడుదలైన ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయిలో మార్కులు సాధించిన విద్యార్థులకు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బిఎస్ఆర్ అభినందించారు. మున్ముందు కూడా మరెన్నో విజయాలను సాధించి మన జిల్లాకు పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఎంపీసీ విభాగంలో 479 గానే డి.శ్రీస్మిత రెడ్డి 464, ఎస్.రమ్యశ్రీ 464, కె.హారిక నాగ సుష్మ 463, కె.కల్పనా 460 మార్కులు సాధించినట్లు ఆయన తెలియజేసారు.






## రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు పలువురు ఎంపిక

### 5న హైదరాబాదులో అవార్డుల ప్రధానం

*ఖమ్మంవిద్యావిభాగం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఖమ్మం ఉమ్మడి జిల్లా నుండి పలువురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల లిస్టులో ఖమ్మం జిల్లాకు 2 అవార్డులు దక్కగా, భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు మరో రెండు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు దక్కాయి. రాష్ట్ర వ్యాప్తంగా 50 మందిని రాష్ట్ర అవార్డులకు ఎంపిక చేయగా వీరిలో ఖమ్మం జిల్లా బోనకల్లు మండలం ముష్టికుంట్ల జి.హెచ్.ఎం. బి.చలపతిరావు ఎంపిక కాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర జెడ్పీఎస్ఎస్ ఎస్.ఏ సోషల్ తేజావత్ మోహన్‌బాబు ఎంపికయ్యారు. ఖమ్మంనగరంలోని రిక్కాబజార్ జి.హెచ్.ఎస్. ఎస్.ఏ తెలుగు ఉపాధ్యాయుడు సయ్యద్ షఫీకి అవార్డు దక్కింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా గుండాల మండలం జి.పి.ఎస్. బాతన్ననగర్‌కు చెందిన సత్తులాల్‌కి రాష్ట్రస్థాయి అవార్డు దక్కింది. స్పెషల్ క్యాటగిరిలో సత్తులాల్‌ను ఎంపిక చేశారు. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల జాబితా కూడా నేడో రేపో విడుదల కానుంది. రాష్ట్రస్థాయికి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులను శాలువతో సత్కరించి రూ.10వేల నగదు, ప్రశంసాపత్రం, సిల్వర్ మెడల్‌ను అందించనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దఫా ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా విధి విధానాలు రూపొందించటంతో వీటికోసం ఆసక్తి కలిగిన ఉపాధ్యాయులు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులు చేసుకోవటంతో ఆయా దరఖాస్తుల పరిశీలన అనుభవం, వారి సేవలను, సీనియార్టీని పరిగణనలోకి తీసుకొని ఉత్తమ సేవలకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చేందుకు ఈ అవార్డులను ఎంపిక చేసింది.

## చెట్లు నరకటం మహాపాపం

### నరికిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడును

*కార్పొరేషన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



నగర పాలక సంస్థ పరిధిలో శ్రీరామ్‌హిల్స్ వీది నెం.7లో నివాసముంటున్న జిన్నా రత్నాకర్‌రెడ్డికి చెట్ల పెపకంపై మక్కువ ఎక్కువ. ఆయన తను గత మూడు సంవత్సరాలుగా పెంచుకుంటున్న అంజీరా చెట్టును, పూలమొక్కలను 6వ వీధిలో ఉంటున్న పి.భవనేశ్వర్ అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడు తాను లేని సమయంలో ఆ చెట్లను పూర్తిగా నరికివేయటం జరిగింది. చెట్లను నరికివేస్తున్న సమయంలో జిన్నా రత్నాకర్‌రెడ్డి తల్లి జె.సుగుణమ్మ(67) ఉన్నారని ఆమె చెట్లను నరకవద్దని ప్రాధేయపడినా వినకుండా భువనేశ్వర్ చెట్లను పూర్తిగా కొట్టివేశాడని అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రీవెన్స్‌డేలో జిన్నా రత్నాకర్‌రెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ విధంగా గతంలో కూడా చెట్లకు యాసిడ్ పోసిన సంఘటనలు ఉన్నాయని అతను ప్రభుత్వ ఉద్యోగి అయి ఉండి కాలనీకి ఇ.సి. మెంబర్ అయిన ఇతను ప్రజలకు ఎటువంటి సందేశాన్ని ఇస్తున్నాడని వినతిలో ప్రశ్నించాడు. చెట్ల వలన ఏమైనా ఇబ్బంది ఉంటే ప్రూనింగ్ చేయవచ్చు కానీ అందుకు విరుద్ధంగా ఆయన అడ్డం లేపోయినా కేవలం కక్షపూరితంగా చెట్లను కొట్టివేసినాడని ఈ సంఘటనతో నేను. నా కుటుంబ సభ్యులు ఎంతో తీవ్ర మనోవేదనకు గురయ్యామని కలెక్టర్‌కు సమర్పించిన వినతిలో రత్నాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్‌కు సమర్పించిన వినతిలో కోరారు.

# ఉదయ్ నగర్‌లో మట్టి మాఫియా

### ఇళ్ల స్థలాల్లో నిర్మాణాల ధ్వంసం

### మట్టిని తోలుకెళుతున్న వారిపై చర్యలు

### కలెక్టర్‌ను ఆశ్రయించిన బాధితులు

*రఘునాథపాలెం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



పువ్వాడ ఉదయ్‌నగర్‌లో ఇళ్ల నిర్మాణాల బేస్‌మెంట్‌లను ధ్వంసం చేసి అక్రమంగా మట్టిని తోలుకెళుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం బాధితులు జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్‌ను ఆశ్రయించి తమ గోడును వెలిబుచ్చారు. ఖమ్మం నగరానికి చెందిన నిరుపేదలకు 2021 ఫిబ్రవరిలో పువ్వాడ ఉదయ్‌నగర్‌లో ఇళ్లస్థలాల పట్టాలు కేటాయించారు. అట్టి బాధితులు బేస్‌మెంట్ లెవల్ వరకు నిర్మాణాలు పూర్తిచేసుకొని ప్రభుత్వ సహకారం కోసం నిరీక్షిస్తున్నారు. ఈ ప్రాంతంలో నిర్మాణాలను పగులగొట్టి ఇళ్లస్థలాల్లో ఉన్న మట్టి రాత్రింబవళ్లు యదేచ్ఛగా రవాణా చేస్తూ బాధితులకు అన్యాయం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. గతంలో స్థానిక రెవెన్యూ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో తమకు న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. రఘునాథపాలెం మండలం సీపీఐ (ఎం.ఎల్.) ప్రజాపంథా కార్యదర్శి ఆవుల మంగతాయి ఆధ్వర్యంలో లబ్ధిదారులు ఆశ, విజయ, సుశీల, మున్ని, సోని, మెహరున్నీసా, శోరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాష్‌నగర్ వైకుంఠదామం కాటికాపర్ల ధర్నా

### గేటు తాళాలు తమకు ఇవ్వాలని విజ్ఞప్తి

*కార్పొరేషన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



ఖమ్మం నగరంలోని ప్రకాష్‌నగర్ (చిన్నమున్నేరు) వద్ద ఉన్న వైకుంఠదామం గేటు తాళాలు మాకు ఇవ్వాలని కాటికాపరి జాంబవంతుడు, సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో గురువారం వైకుంఠదామం ఎదురుగా కాటికాపరులు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు మాట్లాడుతూ 28వ డివిజన్ ప్రకాష్‌నగర్‌కు చెందిన మున్సిపాల్టీ జవాన్ వైకుంఠదామం తాళాలు అతని దగ్గర పెట్టుకుని ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. వైకుంఠదామం గేటుకు జవాన్ నిత్యం తాళం వేసి ఉంచటంతో వివిధ డివిజన్‌ల నుంచి వచ్చే శవాలకు అంత్యక్రియలు నిర్వహించటం ఇబ్బందికరంగా మారింది. శ్రీనివాసనగర్, టీచర్స్ కాలనీ, పోలీస్‌లైన్, సుందరయ్యనగర్, పంపింగ్‌వెల్‌రోడ్డు, జహీర్‌పుర ప్రాంతాల నుంచి వచ్చే శవాలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. సమీపంలో ఉన్న ప్రకాష్‌నగర్ వైకుంఠదామం గేటుకు జవాన్ నిత్యం తాళంవేసి ఉంచటంతో దూరంగా ఉన్న కాల్వ ఒడ్డు మహాప్రస్థానంకు శవాలను తీసుకెళ్లడం భారంగా మారింది. ప్రకాష్‌నగర్‌కు చెందిన కాటికాపరులమయిన మాకు వైకుంఠదామం గేటు తాళాలు మున్సిపల్ కమిషనర్ ఇప్పించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో కాటికాపరులు పంది వేణు, పోలికపొంగు సైదులు, పడిశాల వీరస్వామి, గట్టికొండ చుక్కయ్య, కుక్కల కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

# మూడు అసెంబ్లీ నియోజకవర్గ బీఎస్పీ కమిటీల రద్దు

### బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు అల్లిక వెంకటేశ్వర్లు

*ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 1*



ఖమ్మం జిల్లా పరిధిలో గల పాలేరు, ఖమ్మం, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల కమిటీలను నేటి నుండి రద్దు చేస్తున్నట్లు బహుజన సమాజ్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు అల్లిక వెంకటేశ్వర్లు యాదవ్ తెలిపారు. ఈ కమిటీలు పార్టీ నిర్మాణంలో భాగంగా పని విధానంలో యాక్టివ్‌గా లేకపోవడం జిల్లా పార్టీ నిర్ణయాలను అమలు చేయకపోవడం వల్ల బహుజన సమాజ్‌పార్టీకి నష్టం జరుగుతున్నందున ఈ మూడు కమిటీలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. త్వరలోనే కొత్త కమిటీలను నియమించబోతున్నామని, బహుజన రాజ్యం సాధించాలంటే ఖమ్మం జిల్లాలో ఐదు స్థానాలు గెలుచుకోవాలంటే పార్టీ నిర్మాణం బలంగా ఉండాలని, ఆ బలమైన నిర్మాణం చేయడం కోసం జిల్లా కమిటీ పూర్తిస్తాయిలో పని చేసేటటువంటి కమిటీలను నియమించ బోతుందని పేర్కొన్నారు. అదేవిధంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో క్లస్టర్ హెల్త్‌సెంటర్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న మహిళల్లో నలుగురు ప్రాణాలు కోల్పోయారు ఈ అసమర్ధ ప్రభుత్వం బీసీ మంత్రిని తొలగించి ఓసీ మంత్రిని నియమించింది. ఇవాళ మంత్రి తన్నీరు హరీష్‌రావు అసమర్ధత వల్ల నాలుగు ప్రాణాలు గాలిలో కలిశాయి. నాలుగు కుటుంబాల పిల్లలు రోడ్డున పడ్డారు. దీనికి బాధ్యత వహిస్తూ హరీష్‌రావు మంత్రిపదవికి రాజీనామా చేయాలని బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అల్లిక వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. చనిపోయిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం ఉద్యోగము, రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియో చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని నిరసన

*రఘునాథపాలెం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం అనుసరి స్తున్న కంట్రిబ్యూటరీ పెన్షన్ విధా నాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఉపాధ్యా యులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. జిల్లా పి.ఆర్.టి.యు. అధ్యక్షుడు మోతుకూరి మధు ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు విధులు బహిష్కరిస్తూ నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్రనష్టం కలుగచేస్తున్నందు వల్ల తక్షణమే ఈ విధానాన్ని రద్దుపరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించనంత వరకు లిఖిత పూర్వకంగా వినతిపత్రాన్ని అందజేశారు.

## మోతీలాల్‌కు మాతృ వియోగం

*రఘునాథపాలెం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మోతీలాల్ నాయక్ స్వగ్రామం జి.కె.బంజరలో గురువారం జరిగిన సంస్మరణ కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయక్‌కు మాతృవియోగం కలిగిందన్న వార్త తెలుసుకున్న మాజీ మార్కెట్ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్ సందర్శించి కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపటపల్లి మాజీ సర్పంచ్ దుంపట నగేష్, మంచుకొండ సర్పంచ్ వాంకుడోతు విజయ, దీపక్‌నాయక్‌లు బీమా నాయక్, రాము నాయక్, వెంకటేశ్వర్లు, అరివికట్ల ప్రేమ్‌కుమార్, చల్లగుండ్ల శ్రీనివాసరావు, బుజ్జిబాబు, సీతారామ్‌నాయక్, సుధాకర్‌నాయక్, కోటేష్‌నాయక్, హత్యానాయక్, లాల్‌సింగ్ నాయక్, భద్రునాయక్, నాగభూషణం, రవీందర్, రవిచంద్ర చవన్ పాల్గొన్నారు.




## వలస ఆదివాసీ గ్రామంలో వైద్యశిబిరం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలం రేగళ్ళ పంచాయితీ పరిధిలోని వలస ఆదివాసీ గ్రామం చింతలగుంపులో కరకగూడెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డా.పర్షియానాయక్ ఆద్వర్యంలో గురువారం వలస ఆదివాసీలకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.అనంతరం వారికి పరిసరాల శుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్ఐ జీవన్ రాజు,స్థానిక వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండలంలో వినాయక చవితి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఊరూరా గణనాథులు కొలవుదీరారు.కరకగూడెం మండల కేంద్రంలో ప్రజలు అత్యంత భక్తి శ్రద్దలతో విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు.ఈ సందర్బంగా మండల టిడిపి మండల టీడీపీ అద్యక్షుడు సిరిశెట్టి కమలాకర్ ఆ విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఎల్లప్పుడూ వుండాలని ప్రతి ఒక్కరికీ ఆ విఘ్నేశ్వరుడు ఆరోగ్యం,సంతోషం,శ్రేయస్సు ను ప్రసాదించాలని ప్రార్థించారు.

## తాగునీటి సమస్య పరిష్కరించాలని వినతి

*అశ్వాపురం,సెప్టెంబర్01,ప్రభాతవార్త.*

గోదావరి వరదల కారణంగా దెబ్బతిన్న అమ్మగారిపల్లి పంచాయితీలోని త్రాగునీటి పైప్‌లైన్లకు మరమ్మతులు చేయించి త్రాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ గురువారం వైస్ ఎంపీపీ కంచుకట్ల వీరభద్రం ఆధ్వర్యంలో బారజల కర్మాగార జనరల్ మేనేజర్ కె వి తాలేకు వినతిపత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన జీఎం త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసినవారిలో చింతిర్యాలకాలనీ ఉపసర్పంచ్ వెన్న అశోక్‌కుమార్, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ నయీమ్,ఉపాధ్యక్షులు సయ్యద్ బాజీబాబా, భారజల కర్మాగార ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు పాధ్య కేశవరావు, సయ్యద్ యాకూబ్ అలీ,జూపల్లి కిరణ్,శ్రీను పాల్గొన్నారు.



### పదవి విరమణ అధికారి

## ఎన్‌వీ రావుకు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్01:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో గురువారం ఇటీవల పదవి విరమణ పొందిన ఏజీఎం (కార్పోరెట్) ఎన్.వీ రావును ఏరియా జీఎం. జి. వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఏరియా అధికారులు ఘన సన్మానించారు. ఏరియా ఏస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్, ఏజీఎం ఫిజిరాల్డ్, డీజీఎంలు సలగల రమేష్, కె. వెంకట్‌రావు, వెంగళరావు, ఫైనాన్స్ మేనేజర్ అనురాధ, రిక్రూట్మెంట్ సెల్(కార్పోరెట్) పర్సనల్ మేనేజర్ కె. అజయ్‌కుమార్, పర్సనల్ అధికారులు రామేశ్వరరావు, వెల్ఫేర్ ఆఫీసర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు .

## నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్01:*



మణుగూరు మండల కేంద్రంలోని జడ్పీ కో-ఎద్యుకేషన్ హైస్కూల్ నందు ఐక్యఉపాధ్యాయ సంఘాల కార్యచరణ సమితి ఆధ్వర్యంలో గురువారం సీపీఎస్‌ను రద్దుచేసి ఓపీఎస్‌ను పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో భూక్యా శంకర్, పి.లక్ష్మీనారాయణ, మీరాహుస్సేన్, మధుకర్, ఇంద్రసేనారెడ్డి, సురేష్, కృష్ణమూర్తి, కుమారస్వామి, సుధారాని, శ్రీనివాస్, సీతారామయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐనేత సతీమణిని పరామర్శించిన జడ్పీటీసీ పోశం నర్సింహారావు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్01:*

మణుగూరు మండల రామానుజవరం గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొంది ఇంటికి వచ్చిన సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి సతీమణిని గురువారం మణుగూరు జెడ్పీటీసీ పోశం నర్సింహారావు పరామర్శించారు. మండల టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, ప్రభుదాసు, ఆర్. వెంకట్‌రెడ్డి, రమణ, పాల్గొన్నారు.



## ఈటెల మల్లయ్యకు నివాళులర్పించిన జిల్లా నాయకులు

*పాల్వంచ, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*



బీజేపీ రాష్ట్ర నాయకుడు, బీజేపీ చేరికల కమిటీ కన్వీనర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ తండ్రి ఈటెల మల్లయ్య గత నెల 24వ తేదీన మరణించారు. ఈ సందర్భంగా కమలాపూర్‌లోని ఈటెల ఇంటి వద్ద జరిగిన సంతాపసభలో జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భోగిని శ్రీను, మాదారపు లక్ష్మణ్, మాలోత్ ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## ఐలు కరపత్రాలు ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్01:*



మణుగూరు కోర్టు ఆవరణంలో మణుగూరు బార్ అసోషియేషన్ అధ్యక్షులు కూర్మ విజయరావు గురువారం ఆల్ఇండియా లాయర్స్ అసోషియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. మణుగూరు కోర్టు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## రేగావిష్ణు ట్రస్టు ఆర్థిక సహాయం

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్01:*



ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో భూర్గంపాడు మండలం నాగినేనిప్రోలురెడ్డిపాలెంకు చెందిన బింగి మురళి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలోట్రస్టు సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ రేగాను కలిసిన సీపీఎస్ ఉద్యోగ సంఘాల నాయకులు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్01:*

ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సీపీఎస్ ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎస్ ఉద్యోగ సంఘాల నాయకులు మాలోత్ భద్రు, రవికుమార్, బాలరాజు, సుధాకర్, బాబులాల్, సురేష్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీవిత బీమా ఏజెంట్లు నిరసన

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్01:*



మణుగూరు బ్రాంచి నందు భారతీయ జీవిత బీమా సంస్థలో పని చేస్తున్న ఏజెంట్లు గురువారం ఆల్ఇండియా లియాపీ జేఏసీ పిలుపులో భాగంగా తమ డిమాండ్లను పరిష్కారిం చాలని కోరుతూ నిరసన ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఒర్రే వీరభద్రం, భిక్షమయ్య, బాగం రమేష్, సింగ్ శంకరయ్య, మేకపోతుల నర్సింహారావు, కమగాని సత్యనారాయణ, కుర్షిద్, అరవింద్, రవి,మోహన్‌రావు, కరుణాకర్, మహేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగి అమర్‌సింగ్ మృతిపట్ల సంతాపం

*పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:*

పాల్వంచ మున్సిపాలిటీలో ఇంజనీరింగ్ శాఖలో విధులునిర్వహిస్తున్న లావుద్యా అమర్‌సింగ్ మృతి పట్ల డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. అమర్‌సింగ్ అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో మరణించారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని వికలాంగుల కాలనీలో ఆయన భౌతిక కాయానికి కొత్వాలతో పాటు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, పలువురు సహ ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, ప్రజా ప్రతినిధులు, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీఈ మురళి, మాజీ కౌన్సిలర్లు కొత్వాల సత్యనారాయణ, కాల్వ భాస్కర్‌రావు, గుర్రం నాగయ్య, ఇందిరా, బొందిల రాంబాబు, ఎండీ సిరాజ్, అక్బర్, గంగుల త్రిదేవ్, కిరణ్, జానీలు పాల్గొన్నారు.

# ఇల్లెందులో ఘనంగా గణపతి నవరాత్రులు ప్రారంభం





**ఇల్లెందు, ప్రభాతవార్త :**
గణపతి నవరాత్రి ఉత్సవాలు బుధవారం ఇల్లెందు పట్టణంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి. మున్సిపాలిటీ పరిధిలోని 24 వార్డుల్లో ఆయా ప్రాంతాల వాసులు పందిళ్లు ఏర్పాటు చేసి వినాయక చవితి పండుగ పూజలు చేశారు. నిర్విఘ్నంగా నియోజక అభివృద్ధి పనులు సాగాలంటూ నాయకులు స్వామిని భక్తితో పూజించి మొక్కులు తీర్చుకున్నారు. పలు కార్యక్రమాల్లో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, రైతు సమన్వయ సమితి సభ్యుడు పులిగండ్ల మాధవరావు, ఇల్లెందు సీఐ బానోత్ రాజు, నాయకులు ఈసం నర్సింహారావు, జనగం కోటేశ్వరరావు, పలువురు టీఆర్ఎస్ నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొని ఘనంగా గణపతికి పూజలు చేశారు.

## వాడవాడలా గణేష్ ఉత్సవాలు

**-ఘనంగా ప్రారంభమైన నవరాత్రులు**
**-మండపాల్లో కొలువుదీరిన గణనాధులు**

**టేకులపల్లి, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**
గణేష్ నవరాత్రి ఉత్సవాలు బుధవారం నుంచి ఘనంగా ప్రారంభమైనాయి. వాడవాడలా బొజ్జ గణపయ్యలు మండపాల్లో కొలువుదీరారు. మండల కేంద్రమైన టేకులపల్లి గణేష్ మండపాని ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ , వీరబ్రహ్మేంద్ర స్వామి వారి విదితోపాటు కోయగూడెంలో జిల్లా జెడ్పీచైర్మన్ కోరం కనకయ్య ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. వినాయకచవితి పండుగ ఇల్లందు నియోజకవర్గంతోపాటు జిల్లా వ్యాప్తంగా చేస్తున్నారని, మండలంలోని అన్ని గ్రామాలల్లో గణేష్ మండపాలు ఏర్పాటు చేశారన్నారు. ఈ నవరాత్రుల వలన గ్రామాలల్లో చిన్నా పెద్ద కులమతం లేకుండ ఐక్యమత్యంగా జరుపుకోవాలని ఆయా కమిటి బాధ్యులకు సూచించారు. మండలంలోని 36 పంచాయతీలలో గల గ్రామాలల్లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు వివిధ రూపాల్లో గణనాధులను ఏర్పాటు చేశారు. మండపాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి వాతవారణం నెలకొంది. చిన్నా పెద్ద తేడా లేకుండా బొజ్జ గణపయ్యలను దర్శించుకుని విఘ్నాలు తొలగాలని పూజలు చేశారు. మండలంలోని వీధి వీధినా వినాయక మండలపాలను ఏర్పాటు చేసిన భక్తులు గణనాదుడిని ప్రత్యేకంగా పూజలు చేసి తమ భక్తిని చాటు కున్నారు. మండలంలోని పలు పంచాయతీలోని యువకులు వినాయక మాలను ధరించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆంతోటి వెంకటేశ్వరావు, స్థానిక సర్పంచులు, నాయకులు, గ్రామస్తులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




## ఫీట్ 3 ప్రైవేటీకరణను అడ్డుకుంటాం



**టేకులపల్లి, సెప్టెంబర్1 ప్రభాతవార్త:**
కార్మిక ప్రజా సంఘాలను ఎకం చేసిన కోయగూడెం ఫీట్ 3 ప్రైవేటికరణను అడ్డుకుంటామని ఇఫ్టూ జిల్లా అద్యక్షుడు డి.ప్రసాద్, యాకుబ్ షావలిలు హెచ్చరించారు. గురువారం గిరిజిన కార్మిక సంఘాల సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ 9నుండి కార్మిక సంఘాల జేఏసి ఆధ్వర్యంలో జరిగే సింగరేణి కాంట్రాక్టు కార్మికులు తలపెట్టిన నిరవదిక సమ్మెను ఇఫ్టూ బలపరుస్తుందని అన్నారు. రాష్ట్రంలో వీఆర్ఏల సమస్యలను , కార్మికుల సమస్యలను పరిష్కరించాలాని ప్రభుత్వంను డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా ఉపాద్యాక్షులు మధుసూదన్‌రెడ్డి, గోనెల రమేష్, సతీష్, పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, మల్సూర్, చంద్రశేఖర్ , ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కళాశాల ఆకస్మిక తనిఖీ

**టేకులపల్లి, సెప్టెంబర్1 ప్రభాతవార్త:**



టేకులపల్లి లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిఐఈవో బి. సులోచన రాణి గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాలలో అడ్మిషన్స్ నమోదు కావడం లేదని ఆడ్మిషన్స్ పెంపొందుటకు పలు సూచనలు చేసినట్లు తెలిపారు. ప్రతి అద్యాపకుడు పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థుల ఇంటికి వెళ్లి అడ్మిషన్స్ అయ్యే విధంగా కళాశాల గురించి వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ కల్పన, అధ్యాపకులు, కృష్ణమూర్తి, ముంతాజ్ అలీ, వేణుగోపాల్, యాకూబ్ , వరలక్ష్మి, కృష్ణమోహన్, జలీల్, ఉషశ్రీ, అద్యాపకేతర సిబ్బంది బుల్లారావు, రమేష్, చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ విద్రోహ దినం జయప్రదం



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ని రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరుతూ టీపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుమ్మడి సమ్మయ్య పిలుపునిచ్చారు. గురువారం ఇల్లెందు బాలికల (ఓల్డ్) పాఠశాలలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 1982లో సుప్రీంకోర్టు తీర్పులను గౌరవిస్తూ పెన్షన్ హక్కు, బిక్ష కాదని అనే దానిని గమనించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు సెప్టెంబర్ 2004 నుంచి అమలు చేస్తున్న విధానాన్ని రద్దు చేయాలని ఐదేళ్లు పూర్తి చేసిన ఎమ్మెల్యే, ఎంపీల మాదిరిగానే తమకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి జి.భాగ్యారావు, మండల ప్రధాన కార్యదర్శి ఇమ్మానియేల్, మండల కార్యదర్శి ఈశ్వర్, ఉపాధ్యాయులు సుజాత, రమాదేవి, ఇందిర, వసంత, నవీన, సుజాత, కుసుమ, నాగేశ్వరరావు, ప్రతాప్‌సింగ్‌లు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు జనరల్ మజ్దూర్లుగా ఉత్తర్వులు అందజేత

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు జనరల్ మజ్దూర్లుగా ఉత్తర్వులను గురువారం జీఎం కార్యాలయంలో ఏరియా జనలర్ మేనేజర్ ఎం.షాలేమురాజు అందజేశారు. జీఎం కార్యాలయంలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న బదిలీ వర్కర్లు 240 మస్టర్లు పూర్తి చేసిన వారికి జనరల్ మజ్దూర్లుగా ఉత్తర్వులు అందజేశామన్నారు. ఉత్తర్వులు అందుకున్న వారు తమకు కేటాయించిన పనులను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా రక్షణాధికారి పంజాల శ్రీనివాసు, ఏజీఎం (ఐఈ) ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

## నేడు ఇల్లెందులో ఆసరా పింఛన్లు పంపిణీ

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆసరా పింఛన్ల పథకం లబ్దిదారులకు శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని సింగరేణి పాఠశాల క్రీడా మైదానంలో జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. ఇల్లెందు మండలానికి సంబంధించి ఉదయం 10 గంటలకు పంపిణీ చేస్తారని ఇల్లెందు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి తెలపగా, మధ్యాహ్నం 3 గంటలకు అదే చోట ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలోని లబ్దిదారులకు ఆసరా పింఛన్ గుర్తింపు కార్డులు పంపిణీ చేస్తారని మున్సిపల్ కమీషనర్ అంకుషావలి తెలిపారు. పంపిణీ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, జెడ్పీటీసీ వాంకుడోత్ ఉమాదేవితో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని వారు తెలిపారు.

## తేనేటి విందులో పాల్గొన్న విప్ కాంతారావు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు గురువారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్ నివాసంలో ఏర్పాటు చేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. రేగా పినపాక నియోజకవర్గం గుండాల, ఆళ్లపల్లి మండలాల్లో పర్యటించేందుకు వెళ్తూ మార్గ మధ్య ఇల్లెందులో ఆగారు. ఆయనకు టీఆర్ఎస్ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్, మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, సీఐ రాజు, నాయకులు పులిగండ్ల మాధవరావు, కొక్కు నాగేశ్వరరావు, పరుచూరి వెంకటేశ్వరరావు, మెరుగు కార్తీక్, గిన్నారపు రాజేష్, గిన్నారపు మహేందర్, మనోహర్ తివారి, ఎల్.కృష్ణ, బావుసింగ్, మేకల శ్యామ్‌సుందర్, పడితల నవీన్, రమేష్ గౌడ్, రవి, మునిగంటి శివ, పూర్ణచారి, శ్రావణ్, రామకృష్ణలు పాల్గొన్నారు.

## బిటెక్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

**ఇల్లెందు, ప్రభాతవార్త :**
సింగరేణి ఇల్లెందు ఏరియాకు చెందిన అధికారులు, ఉద్యోగుల పిల్లలకు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ మంథనిలో బిటెక్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ఏరియా జీఎం ఎం.షాలేమురాజు గురువారం తెలిపారు. కళాశాలలో అధికారుల పిల్లలకు 18, ఉద్యోగులకు పిల్లలకు 18 సీట్లు వివిధ విభాగాల్లో కేటాయించారని తెలిపారు. మైనింగ్ ఇంజనీరింగ్‌లో 3,3, సివిల్ ఇంజనీరింగ్‌లో 3,3, మెకానికల్ ఇంజనీరింగ్‌లో 3,3, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్‌లో 3,3, కంప్యూటర్ సైన్సులో 3,3, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో 3,3 సీట్లు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 2022-23 ఎంసెట్ ఉత్తీర్ణులై ఉండాలి. దరఖాస్తులో హాల్ టికెట్ నెంబర్, ర్యాంక్ స్పష్టంగా నమోదు చేసుకోవాలి. దరఖాస్తులో ఎంసెట్ మెరిట్ జిరాక్స్ సమర్పించాలి, కుల, స్థానికం, లోకల్, నాన్‌లోక్ ధృవీకరణ పత్రం సమర్పించాలి. కౌన్సిలింగ్ సమయంలో ఉద్యోగి యొక్క ఐడి కార్డును సమర్పించాలి, కౌన్సిలింగ్‌లో ఎంపికైన అభ్యర్థులు ప్రవేశ రుసుం చెల్లించాలి. ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ నెల 10వ తేదీ లోపు అందజేయాలని జీఎం కోరారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**టేకులపల్లి, సెప్టెంబర్1 ప్రభాతవార్త:**
మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికుల మండల కమిటీ ఆధ్వర్యంలో శాసనసభ్యురాలుకు బానోత్ హరిప్రియాకు వినిపత్రం అందచేశారు.

# కొలువుదీరిన గణనాధులు-భక్తి శ్రద్ధలతో చవితి వేడుకలు

**దమ్మపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. దమ్మపేటతో పలు ప్రాంతాల్లో వివిధ రూపాలలో గణనాధులను అలంకరించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

**అశ్వారావుపేట రూరల్:**

అశ్వారావుపేటతో పాటు మండలంలోని పలు గ్రామాలలో వివిధ రూపాలలో గణ నాదులు కొలువుదీరారు. గణపతి నవరాత్రి ఉత్సవాలలో



భాగంగా ప్రధాన సెంటర్‌లో లక్ష్మీగణపతి ఆలయం వద్ద తొలిరోజు పూజా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు హాజరయ్యారు. అదే విధంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి, పాత ఆంధ్రాబ్యాంక్ వీధి, ఖమ్మం రోడ్ తదితర ప్రాంతాలతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వివిధ రకాల దేవుని ప్రతిమలతో విగ్రహాలను కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. మండల వ్యాప్తంగా మండపాల వద్ద వినాయక చవితి పురస్కరించుకొని వివిధ రూపాలలో గణ నాదులు కొలువుదీరారు.

స్వామివార్లకు భక్తులు విశేష పూజలు జరిపి చవితి వేడుకలను నిర్వహించారు. అయితే గతాన్ని పోల్చుకుంటే గణేష్ మండపాలు భారీగా తగ్గాయి.

# పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి:పిఆర్‌టియు

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:**

సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయులు విధులకు హాజరై అనంతరం అదికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వం అనుసరిస్తున్న కాంట్రిబ్యూటర్ పెన్షన్ విదానం వలన ఉద్యోగ, ఉపాధ్యా యులకు తీవ్ర నష్టాలు కలుగజేస్తున్నం దున ఇట్టి విదానాన్ని రద్దు పరుస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘ నాయకులు సతీష్‌కుమార్, పరబ్రహ్మాచారి, బాబూరావు, రామ్‌ప్రసాద్, మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎస్‌ను రద్దు చేయాలని వినతి

**దమ్మపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా పిఆర్‌టియు మండల శాఖ ఆధ్వర్యంలో సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా



సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం సిపిఎస్ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజ్జూరి వెంకటేశ్వరావు, బాణోతు శ్రీనివాసరావు, పత్తి ప్రసాద్, పిడి శ్రీనివాసరెడ్డి, బండి శ్రీనివాస్ రెడ్డి, కె శేఖర్, షేక్ మస్తాన్ అలీ, ప్రసాద్, పార్ధసారధి, శ్రీనివాసరావు, లక్ష్మయ్య, లక్ష్మణరావు, చలపతిరావు, రమణాచార్యులు, మురళీమోహన్, వెంకటరమణ, నర్సింహారావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికునికి ఘన నివాళి

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 01, ప్రభాతవార్త**



అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన జనసేనపార్టీ మండల అధ్యక్షుడు తలారి రాజు దశదిన కర్మలో గురువారం అశ్వారావుపేట ఇన్‌చార్జ్ డేగల రాము పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. నిరుపేద కుటుంబంలో పుట్టి మండలంలో జనసేనపార్టీ కొరకు తన వంతు కృషి చేశారనికొనియాడారు. పెద్ద దిక్కును కోల్పోయి అనాదలుగా మిగిలిన కుటుంబ సభ్యులకు జనసైనికులు తోడుంటారని, తమ వంతు సహాయంగా కుటుంబ సభ్యులకు 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా యూత్ సెక్రటరీ రాంబాబు, ప్రధాన కార్యదర్శి శశికాంత్, ఉపాధ్యక్షుడు కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## సి.పి.యస్ రద్దు చేయాలి



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 01, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, యర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లోయు.టి.యఫ్, పి.ఆర్.టి.యు, టి.టి.యఫ్ ఉపాద్యాయ సంఘాల ఆద్వర్యంలో మండలంలోని ఉపాద్యాయులు పెన్షన్ విద్రోహదినాన్ని పాటించారు. ఈ సందర్భంగా ఉపాద్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ సి.పి.యస్‌విదానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విదానాన్ని అమలు చేయాలని, లేని పక్షంలో రానున్న కాలంలో ఉద్యమాన్ని ఉదృతంచేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.ఆర్.టి.యు మండల అధ్యక్షులు జయకర్, టి.టి.యఫ్‌మండల కార్యదర్శి కబీర్‌దాస్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయి



**వైరారూరల్, సెప్టెంబర్01, ప్రభాతవార్త:**

వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రెబ్బవరం ప్రభుత్వ పాఠశాలలో 52 రకాల స్పోర్ట్స్ కిట్స్‌ను రూ.10వేలు విలువ చేసే వాటిని విద్యార్థులకు అందించారు. గురువారం ప్రధానోపాధ్యాయులు శివన్నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు మాట్లాడుతూ ఆటల ద్వారానే క్రీడల నుండి విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటారని, మానసిక ఉల్లాసం కలిగి ఉంటారని అన్నారు. లయన్స్ నూతన సభ్యులు మచ్చా రామారావు, వరలక్ష్మి దంపతుల కుమారుడు యశ్వంత్ పుట్టినరోజు పురస్కరించుకొని అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పాఠశాలకు జరిగిన కార్యక్రమంలో జోన్ చైర్‌పర్సన్ లగడపాటి ప్రభాకర్, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్ర రావు, కాటేపల్లి రామకృష్ణ, పొదిలి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన

**వైరారూరల్, సెప్టెంబర్01, ప్రభాతవార్త:**

తాటిపూడి గ్రామంలో రూ.10లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజులు శంకుస్థాపన చేశారు. సర్పంచ్ భద్రయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తాటిపూడి నుంచి కొష్టాలు పోయే రహదారిని సిసి రోడ్డుగా, బిటి రోడ్డుగా మారుస్తానని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ కమల్‌రాజు మాట్లాడుతూ మరికొన్ని లక్షలు నిధులు కేటాయించి ఈ గ్రామాభివృద్ధికి తోడ్పడతానని తెలియజేశారు. గామంలో దేవాలయంలో పూజలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సూతకాని జైపా ల్, బిడిఎ.రత్నం, బాణాల వెంకటేశ్వరరావు, వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, కాటంరాజు, మిట్టపల్లి నాగేశ్వరరావు, జవ్వాజి నాగరాజు, సత్యా నంద్, ముళ్ళపాటి సీతారాములు, కట్టా కృష్ణార్జున్‌రావు, దార్న రాజశేఖర్, తాతా రంగారావు, మోటపోతుల సురేష్, పాల్గొన్నారు.




## పంచాయతీ కార్మికుల రిలే నిరాహార దీక్షలు



**దమ్మపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. దీక్షా శిబిరం వద్ద ఎఐటియుసి నాయకులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులను హీనంగా చూస్తున్నారని, వారికి ఎటువంటి హక్కులు లేకుండా టైమింగ్ లేకుండా ఆదివారం మామూలుగా సెలవులు లేకుండా పనులు చేపించుకుంటున్నారని అన్నారు. దీంతో బానిస వ్యవస్థగా మారిందని ప్రభుత్వం పంచాయత ఈకార్మికులను చిన్నచూపు చూస్తుందని పేర్కొన్నారు. కనీస వేతన చట్టం ప్రకారం రూ.24వేలు వేతనాన్ని ఇవ్వాలని, రూ.10లక్షల ఇన్స్యూరెన్స్ కల్పించాలని, ఆరోగ్యభద్రత కల్పించాలని, ప్రభుత్వం ప్రకటించిన సెలవులు పంచాయతీ కార్మికులను వర్తింపచేయాలని, ఆరోగ్య బద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు ఉడతనేని విశ్వేశ్వరావు, దుర్గ శ్రీనివాస్‌లు కార్మికుల దీక్షకు సంఘీభావం తెలుపగా నాయకులు పందేటి చెన్నారావు, పెరుమల రాంబాబు, బసవయ్య, ప్రభాకర్, ఆకుల వెంకటేశ్వరావు, రాము, శ్రీను, గంగాధర రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెచ్చాకు విఆర్‌ఎల వినతి



**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

పలు డిమాండ్‌ల సాధనకై గత 39 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న విఆర్‌ఎలు గురువారం స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావును కలుసుకొని వినతిపత్రం అందజేశారు. మండల విఆర్‌ఎలు మెచ్చా స్వగ్రామం తాటిసుబ్బన్నగూడెంలో కలుసుకొని తమ సమస్యలను వివరించారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పే స్కేల్ అమలు చేయాలని, పదోన్నతులు కల్పించాలని తదితర సమస్యలను వివరించారు. కాగా ఈ విషయంపై తాను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరావు, రమేష్, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## మరో సారి తగ్గిన పామాయిల్ టన్ను ధర

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:**

సెప్టెంబర్ నెలకు గాను ఆయిల్‌ఫెడ్ అదికారులు టన్ను పామాయిల్ ధరను ప్రకటించారు. గత నెల పోల్చుకుంటే మరోమారు టన్ను ధర తగ్గడంతో ఇదే రకంగా గత నాలుగు నెలలుగా తగ్గడంతో తిరోగమనంలో పామాయిల్ గెలల ధర అనే భావన కలుగుతుంది. సెప్టెంబర్ నెలకు గాను ఆయిల్‌ఫెడ్ అధికారులు టన్ను పామాయిల్ దర రూ.16,295 ప్రకటిచంగా ఆగస్టు నెలను పోల్చుకుంటే రూ.519లు తగ్గింది. ఈ క్రమంలో పామాయిల్ రైతులు ఆందోళన చెందుతున్నారు.

## కొలువు దీరిన ఘననాదుడు

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబరు 01, ప్రభాతవార్త**

వినాయక చవితిని పురస్కరించుకుని వీదివీదినా ఘననాదుడు పూజలందుకుంటున్నాడు. మండల వ్యాప్తంగా భక్తులు కమిటీలను ఏర్పాటు చేసుకుని మేళతాళాలతో విఘ్నేశ్వరుని మండపాలలో ప్రతిష్టించి తమవిఘ్నాలను తొలగించాలని వేడుకుంటున్నారు. కుల మతాల కతీతంగా నవరాత్రులు పూజలందుకుంటూ భక్తులకుఆ ఘననాధుడు అభయమిస్తున్నాడు.

# అంగరంగ వైభవంగా నవరాత్రి వేడుకలు

**కారేపల్లి, సెపెట ంబర్ 1,ప్రభాతవార్త**

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని సింగరేణి మండలంలో బుధవారం వివిధ రూపాలల ప్రత్యేక ఆకర్షణలతో గణేష్ మండపాల వద గణనాదులు కొలువుదీరారు. సింగరేణి మండల వ్యాప్తంగా పలు పంచాయతీలలో సుమారు 120కి పైగా గణేష్ మండపాలు ఏర్పాటుచేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణేష్ మండపాల వద్ద విద్యుత్ అలంకరణలతో పాటు ప్రత్యేకంగా మండపాలను తీర్చిదిద్దారు. మండల పరిధిలోని మాదారం



రామాలయంలో 5 అడుగులకు పైగా వినాయక విగ్రహాన్ని ఏర్పాటుచేసి అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు భారీ సంఖ్యలో మహిళలు గ్రామస్తులు తరలివచ్చి గణేష్ పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకున్నారు. ఆలయ పూజారి సురేష్‌శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజలు నిర్వహించగా నిర్వాహణ కమిటి సభ్యులు చెరుకూరి వెంకటేశ్వర్లు, కిలారి మన్మధరావు, బాగం వెంకట అప్పారావులతో పాటు సభ్యులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అదేవిధంగా కారేపల్లి బస్టాండ సినిమాహాల , బిసి కాలనీలతోపాటు 11 ప్రాంతాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసారు 9 రోజుల పాటు నిర్వహించే గణపతి నవరాత్రులకు పోలీసుల అనుమతితో కమిటిలు పర్యవేక్షిస్తున్నాయి.

## మట్టి విగ్రహాలు పంపిణీ



**వైరా, సెప్టెంబర్01,ప్రభాతవార్త:**

వైరా పాత బస్టాండ్ సెంటర్‌లో భక్తులకు ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను లయన్స్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు ఫాస్ట్ జిల్లా గవర్నర్ కాపా మురళీకృష్ణ అందించారు. గత 15 సంవత్సరాలుగా భక్తులకు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను. పర్యావరణ పరిరక్షణలో భక్తులకు విగ్రహాలను అందిస్తున్నామన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో సెక్రటరీ రాయపూడి ఎంకటేష్, 12వ వార్డు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, జిల్లా సెక్రటరీ కమ్యూనిటీ సర్వీసెస్ నంబూరి మధు, సభ్యులు నూకల వాసు, పెనుగొండ ఉపేందర్‌రావు, చింతలపాటి వెంకటేశ్వర్లు, ఏపూరి రాజారావు, మిట్టపల్లి సత్యంబాబు, ఏడునూతల బుచ్చిరామారావు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించండి

**వైరా, సెప్టెంబర్01,ప్రభాతవార్త:**



2004 నుండి ఉద్యోగంలో చేరిన ఉద్యోగులుందరికీ పాత పెన్షన్ విధానాన్ని రద్దు చేసి నూతనంగా కంట్రీబూషరీ పెన్షన్ విధానాన్ని ప్రభుత్వాలు తీసుకు వచ్చాయి. సుమారు 30 సంవత్సరాలుగా పైగా ఉద్యోగ బాధనయతలు నిర్వహించి ఉద్యోగ విరమణ అనంతరం ఎటువంటి గ్యారంటీ లేని పెన్షన్ విధానాన్ని అమల్లోకి తేవడం చాలా దుర్మార్గమైన విషయం అని, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘడ్ వంటి రాష్ట్రాల్లో సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని తేవడం జరిగిందని, ఆ రాష్ట్ర ప్రభుత్వాలకు లేని సమస్య తెలంగాణ రాష్ట్రానికి ఎక్కడి నుండి వస్తుందని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్‌టియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డా వరప్రసాదరావు ప్రభుత్వాన్ని నిలదీశ్వారు. మధ్యాహ్నం బోజన విరామ సమయంలో పాఠశాలలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కామిశెట్టి నర్సింహారావు, విజయకుమారి, రూప, మహబూబ్‌అలి, ఎస్‌టియు మండల శాఖ అధ్యక్షులు బానోతు రాము, ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి బోసుబాబ, అశోక్, సరళ, లక్ష్మీ, ఇంద్రాణి తదితరులు పాల్గొన్నారు. వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని నినాదాలు చేశారు.

## శాంతి నిలయంలో జన్మదిన వేడుకలు

**వైరా, సెప్టెంబర్01,ప్రభాతవార్త:**



మానసిక వికలాంగుల శరణాలయం శాంతి నిలయం నందు ఐద్వా వైరా కార్యదర్శి గుడిమెట్ల రజిత జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. శాంతి నిలయంలోని అనాధ దివ్యాంగ పిల్లల మధ్య కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శాంతి నిలయం నిర్వాహకురాలు సిస్టర్ ఆల్ఫీ, సిస్టర్ బిజిలీ ప్రతి ముఖ్యమైన వేడుకలను శాంతి నిలయంలో జరుపుకుంటున్న గుడిమెట్ల రజితను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుడిమెట్ల మోహన్‌రావు, గుడిమెట్ల వెంకటరోషన్, సోను, నక్కా హరిచందన్, గుర్రాల నర్సింహారెడ్డి, గుర్రాల అంజలి, శాంతి నిలయం సిస్టర్స్ మరియా, రోజిలియా తదితరులు పాల్గొన్నారు.

## పేరుపల్లిలో ఏకరూప దుస్తుల పంపిణీ

**కారేపల్లి, ,ప్రభాతవార్త**



సింగరేణి మండలం పేరుపల్లి పంచాయతీ పరిధిలోని ప్రాథమిక, జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులకు గురువారం సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావు, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావులు ఏకరూప దుస్తులను పంపిణీచేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించే క్రమంలో మన వూరు-మన బడి ద్వారా నిదులు కేటాయించి పనులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుడిగె ప్రభాకర్, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు, ఎస్‌ఎంసి చైర్మన్ కాంపాటి చంద్రయ్య, పిఎస్ హెచ్‌ఎం శ్యామ్‌లాల్, ఎస్‌ఎంసి చైర్మన్ మోకాళ్ల రజిత, ఎస్‌కె అక్తర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## దమ్మాలపాటికి ఘన నివాళి



**కారేపల్లి, ,ప్రభాతవార్త**

సింగరేణి మండలం ఎర్రబోడుకు చెందిన కో ఆపరేటీవ్ సొసైటీ మాజీ అధ్యక్షులు దమ్మాలపాటి వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం తెరాస జిల్లా అధ్యక్షులు తాతా మధుతో పాటు తెరాస నేతలు భౌతిక కాయాన్ని సందర్శించిన ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో రైతుల సమస్యలు, ఇతర విషయాలపై ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, ఎంపిపి మాలోతు శకుంతల, ఎంపిటిసి పెదబోయిన ఉమాశంకర్ జిల్లా నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, బత్తుల శ్రీనివాసరావు, వైస ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, నర్సింగ శ్రీనివాసరావు, అడ్డగోడ అయిలయ్య, సిపిఎం నాయకులు పి సోమయ్య, నున్నా నాగేశ్వరరావు, బూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, కొండబోయిన నాగేశ్వరరావు, దుగ్గి కృష్ణ, మెరుగు సత్యనారాయణ మండల కార్యదర్శి నరేంద్ర, వజ్జా రామారావు, వడ్డె అజయ్‌బాబు, తలారి దేవప్రకాష్, ముళ్ల ఏకాంబరం, కురసం శ్రీను పాల్గొన్నారు

## రైతు సంఘం జెండా ఆవిష్కరణ

**వైరా, సెప్టెంబర్01,ప్రభాతవార్త:**

వైరా మండలంలో తాటిపూడి, వైరాలో రెండు చోట్ల తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వరనయంలో డిమాండ్ డేను నిర్వహించారు. రైతు సంఘం జెండాలను తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు బండారుపల్లి ముత్తయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి గారపాటి అశోక్, రైతు సంఘం జిల్లా నాయకులు కొండా రామకృష్ణ, బట్టు లక్ష్మయ్య, మిట్టపల్లి రాఘవరావు, దొబ్బల కృష్ణయ్య, షేక్ షరీఫ్, పగడాల నాగేశ్వరరావు, దారా అల్లప్ప, డివిఆర్ తదితరులు పాల్గొన్నారు.




## బాగ్యనగర్ తండాలో ఆసరా పెన్షన్ల కార్డుల పంపిణీ



**కారేపల్లి, సెపెంబర్ 1,ప్రభాతవార్త**

నిరుపేద బలహీన వర్గాల కుటుంబాలకు తెరాస ప్రభుత్వం కెసిఆర్ నాయకత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలుచేసూ్త అండగా నిలుస్తుందని బాగ్యనగర్‌తండా సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్, జడ్పిటిసి వాంకుడోతు జగన్‌లు అన్నారు. బాగ్యనగర్ తండా పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం కెసిఆర్‌చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతర లబ్దిదారులకు ఆసరా పెన్షన్ కార్డులను పంపిణీ చేసారు. ప్రతి నెలా పంచాయతీలకు నిదులు విడుదల చేస్తూ స్తానిక సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం శ్రద్ధ వహిస్తుందన్నారు. భాగ్యనగర్ పంచాయతీలో నూతనంగా మంజూరి అయిన 130 మందికి ఆసరా పెన్షన్‌కార్డులను అందజేసినట్లు చెప్పారు పెన్షన్ల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి పించన్ వచ్చేలా ప్రయత్నిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ గుగులోతు జానకి, మాజీ సర్పంచ్ ఇస్లావత బన్సీలాల , వార్డు సభ్యులు హథీరాం, అరుణ, సిబ్బంది రామదాసు,గణేష్ హేమచంద్, రమేష్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్



**కారేపల్లి, సెపెట ంబర్ 1,ప్రభాతవార్త**

మాదారం పంచాయతీలో అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ వచ్చేలా కృషి చేస్తామని సర్పంచ అజ్మీర నరేష్‌నాయక్ అన్నారు మండల పరిధిలోని మాదారం పంచాయతీ కార్యాలయంలో గురువారం ఆసరా కార్డులను లబ్దిదారులకు అందజేసారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో 126 మందికి ప్రస్తుతం ఆసరా కార్డులను అందజేస్తున్నామన్నారు. నిరంతరం ప్రక్రియగా కొనసాగే పెన్షన్లను అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరి అవుతాయన్నారు. రా ష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ బాగం వెంకట అప్పారావు, కాసాని లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి నరేష్‌నాయక్, నున్నా నాగయ్య, రమేష్ పాల్గొన్నారు

## సూర్యాతండాలో ఏకరూప దుస్తుల పంపిణీ

**కారేపల్లి, సెప్టెంబర్ 1,ప్రభాతవార్త**

సింగరేణి మండలం సూర్యాతండా పంచాయతీలో గురువారం ఆసరా కార్డులు మంజూరైన లబ్దిదారులకు ఇళ్లకు వెళ్లి సర్పంచ్ జర్పల శాంతిఅచ్చు అందజేసారు. అదేవిధంగా పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలో మంజూరైన ఆసరా పెన్షన్ లబ్దిదారులకు కార్డులు అందజేసు్తన్నామని తెలుపుతూ జాబితాలో రానివారుంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేసేలా కృషి చేస్తామన్నారు పంచాయతీలో అంతర రహదారులకు త్వరలో సిసి రోడ్లు ఏర్పాటుచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంటి, హెచ్‌ఎం నీల, మంగీలాల , సంతు, మంజుల, పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే నేరుగా సంక్షేమ ఫలాలు : సండ్ర

## రూ.50 లక్షల చెక్కులు పంపిణీ

*సత్తుపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలైన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముభాకర్, వృధ్దాప్య, ఆసరా, ఒంటరి మహిళా, వితంతు, వికలాంగులకు మంజూరైనటువంటి పథకాలను స్వయంగా వారి ఇంటి వద్దకే వెళ్లి అందించే కార్యక్రమానికి ఎమ్మెల్యే సండ్ర శ్రీకారం చుట్టి కొనసాగిస్తున్నారు. ఈ పథకాలు గతం నుంచి కొనసాగుతున్న ప్పటికీ మంజూరైనటువంటి పథకాలను లబ్దిదారులందరినీ ఒకే చోటకు పిలిచి ఇచ్చేవారు. ప్రస్తుతం ప్రభుత్వం మంజూరు చేసిన ఈ పథకాలను ప్రయోగాతకంగా ప్రజలకు వద్దకే వవెళ్లి వారికి నేరుగా చెక్కులు అందిస్తూ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్నారు. దీనిలో గురువారం సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5,6,7,18,19,20,21,22,23 వార్డులలో షాధీ ముబాకర్, కళ్యాణలక్ష్మీ, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద దాదాపు రూ. 50 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు అందించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 24 మంది లబ్దిదారులకు రూ. 12 లక్షల 30 వేల విలువైన చెక్కులు మరియు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ పథకం కింద 36 మంది లబ్దిదారులకు రూ. 36 లక్షల



పైగా చెక్కులు, మరియు 57 సంవత్సరాలు నిండిన వారికి ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన పింఛను గుర్తింపు కార్డులను పైన తెలిపిన వార్డులలో స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే సండ్ర అందించారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానటువంటి సంక్షేమ పథకాలు ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే సీఎం కేసీఆర్ అమలు చేస్తూ దేశానికే పథకాలు అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రంలోనే

నెంబర్ వన్ స్థానంలో ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ప్రధాని మోడీ సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో ప్రవేశపెట్టినటువంటి ఈ సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారని మన కంటే పెద్ద రాష్ట్రాలైన గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్, పంజాబ్, ఛత్తీష్‌ఘడ్, తమిళనాడు, తదితర రాష్ట్రాలలో ఈ పథకాలు అతి తక్కువ మందికి ఇస్తున్నారని, ఈ రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలో ఎక్కువ మంది లబ్దిదారులకు అధిక సంఖ్యలో అందించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో కోటి కుటుంబాలు ఉంటే ఏదో రూపే నా వారికి



సంక్షేమ పథకాలు అందుతు న్నాయని ఆ గుర్తు చేశారు. వార్డులలో ఎమ్మెల్యే సండ్రకు ఆయా వార్డుల కౌన్సిలర్‌ల ఆధ్వర్యంలో ప్రజలు, లబ్దిదారులు మేళ తాళాలు, డప్పు వాయిధ్యాలతో పూల వర్షం కురిపిస్తూ ఎమ్మెల్యే సండ్రకు ఘన స్వాగతం పలికారు. వృధ్దులు, వికలాంగులు, పెంఛను దారులతో కలిసి ఎమ్మెల్యే సండ్ర సంపత్తి బోజనాలు చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, తహసీల్దార్ శ్రీనివాస్, కమిషనర్ కొడూరి సుజాత, కౌన్సిలర్‌లు షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, ఎ. విజయ నిర్మల, మల్లూరు పద్మావతి, మందపాటి పద్మావతి జ్యోతి, గ్రాండ్ మౌలాలీ, షేక్. చాంద్‌పాషా, మట్టా ప్రసాద్, రూతు క్రిష్టియాన, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, సొసైటీ డైరెక్టర్, సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, మండల రైతు కన్వీనర్ గాదె సత్యం, టీఆర్ఎస్ యూత్ వల్లభనేపివపణ్, అధికారులు, అనధికారులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ సెట్టింగ్‌లతో వాడ వాడలా వెలిసిన గణనాధులు

*సత్తుపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:*

గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రమైన సత్తుపల్లిలో బుధవారం వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలో వాడ వాడలా గణనాధుల మండపాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోనిపలు గ్రామాలలో గణేష్ మండపాలు ఏర్పాటు చేసి భారీగా రంగు రంగుల విద్యుత్ దీపాలంకరణలు చేయడం జరిగింది. గత రెండేళ్ల నుంచి కరోనా ప్రభావంగా ప్రజలు గణేష్ నవరాత్రుల ఉత్సవాలకు దూరంగా ఉంటూ వస్తున్నారు. ఈ ఏడాది కరోనా ప్రభావం లేకపోవడం వల్ల పట్టణంలో గామాలలో పెద్ద ఎత్తున గణేష్ మండపాలను వినాయక ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో గణనాధులను ఏర్పాటు చేసుకొని ప్రత్యేక పూజలు ప్రారంభించారు. తొమ్మిది రోజులపాటు ఉదయం ప్రత్యేక పూజలు చేసి, రాత్రి వేళలలో భక్తులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలను



ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. తొలి రోజున ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, సింగరేణిలో కొత్తగూడెం ఏరియా జీఎం జక్కం రమేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్‌లు తొలిరోజున గణేష్ మండపాలను దర్శించుకొని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అలాగే పలు మండపాలలో జిల్లా టీఆర్ఎస్ నాయకులు మట్టా దయానంద్, డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబులు ప్రత్యేక పూజలు చేశారు.



పట్టణంలోని రామాలయంలో వాసవి క్లబ్ మరియు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, వీధిలో శివసాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జూపల్లి కంటి ఆస్పత్రి వద్ద, పట్టణంలోని హనుమాన్ నగర్, జవహర్ నగర్, వెంగళరావునగర్, విద్యా నగర్, ఎన్టీఆర్ నగర్, రాజీవ్‌నగర్, కృషి రోడ్, తదితర ప్రాంతాలతోటు మండలం పరిధిలోగి గంగారం, బేతిపల్లి, పాకలగూడెం, నారాయణపురం, కాకర్లపల్లి, కిష్టారం తదితర గ్రామాలలో ఈ ఏడాది గణేష్ నవరాత్రిఇ ఉత్సవాలు పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేయడం జరిగింది.

## లక్ష్మీనర్సమ్మ నివాళులు

*వైరారూరల్, సెప్టెంబర్01, ప్రభాతవార్త:*

వైరా మండలం గరికపాడు గ్రామంలో గోసు లక్ష్మీనర్సమ్మ దశదిన కార్యక్రమానికి వైరా నియోజకవర్గ ఇంచార్జి మాలోతు రాందాస్‌నాయ్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, నర్సింహారావు, శీలం నాగిరెడ్డి, కోట ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

*వైరా, సెప్టెంబర్01, ప్రభాతవార్త:*

పిఆర్‌టియు వైరా మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం కాంట్రిబ్యూషన్ పెన్షన్ రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. అనంతరం తహశీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడినడ, రాష్ట్ర అసోసియేటెడ్ అధ్యక్షులు సైదయ్య, సీనియర్ నాయకులు డి.సత్యనారాయణ, జిల్లా నాయకులు శాంతరెడ్డి, రామచంద్రయ్య, చంద్రశేఖర్, దయాకర్, నాగరాజు పాల్గొన్నారు.

## ఆలయ ధ్వజ స్థంభానికి ఇత్తడి తొడుగు బహుకరణ

*కల్లూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*



గ ణ ప తి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మండల పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీశ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సుమారు రూ. 1.50ల విలువగల ఇత్తడి తొడుగును ఆలయ ధ్వజస్థంభమునకు పోలోజు గోపాచారి, కళావతి ఆధ్వర్యంలో ఆలయానికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత రామడుగు పురుషోత్తమాచారి, లడ్డు దాత రామడుగు కృష్ణమాచారి, ఆలయ కమిటీ చైర్మన్ తూముల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పోలోజు గోపాచారి, కంభంపాటి నరసింహాచారి, ఆలయ ప్రధాన అర్చకులు శివ నాగచారి, మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.





## సాదాసీదాగా పెనుబల్లి జనరల్ బాడీ సమావేశం



*పెనుబల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త ::*

మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్కినేని అలేఖ్య అధ్యక్షతన గురువారం జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. పలువురు సర్పంచ్‌లు మాట్లాడుతూ నూతనంగా మంజూరైన పెన్షన్ లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందించామని, ఇంకా కొంత మంది లబ్దిదారులు అర్హతలు పొందేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులు చేసుకునేందుకు మీ సేవా కేంద్రాలకు వెళ్ళగా ఆన్‌లైన్ నమోదు కావడం లేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఎంపిడిఓ మహాలక్ష్మి మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. ఎంపీపీ అలైఖ్య మాట్లాడుతూ గ్రామంలో అర్హులైన లబ్దిదారుల నుండి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో చేసే విధంగా ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. ఇప్పటికే మండలంలో 57 సంవత్సరాలు నిండిన లబ్దిదారులు 1800 మందికి పెన్షన్లు మంజూరు అయ్యాయని వివరించారు. గ్రామాల్లో సీజన్ వ్యాధులు సోకే ప్రమాదం ఉందని బ్లీచింగ్ చల్లే విధంగా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ సెంటర్లలో మిషన్ భగీరథ నీరు రావడం లేదని అంగన్‌వాడీ సీడీపీఓ మహాలక్ష్మి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని పరిశీలిస్తామని ఎంపిడిఓ తెలిపారు. ఈ సమావేశంలో జట్పీటీసీ చెక్కిలాల మోహన్‌రావు, కల్లూరు ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలి

*పెనుబల్లి, ‾ ప్రభాతవార్త ::*

2004వ సంవత్సరం నుంచి అమలవుతున్న నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దుపరచి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని మండల పీఆర్‌టియూ టీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యా యులు నల్లబ్యాడ్జిలు ధరించి విధులకు హాజరయ్యారు. తహశీల్దార్



రమాదేవికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులతో పాటు రాష్ట్ర బాధ్యులు సీహెచ్. వెంకటేశ్వర్లు, జిల్లా బాధ్యులు వనమా నాగేశ్వరరావు, జి. ఆంతోని, ఉపాధ్యాయులు చల్లా వెంకటేశ్వరరావు, ఎం. సురేష్, రాగ ప్రసాద్, బి. సురేష్, పిల్లి వెంకటేశ్వరరావు, రామాంజాచారి, కృష్ణయ్య, రత్నబాబు, హరిప్రసాద్, వీరభద్రం, ఉపాధ్యాయులు చిట్టెమ్మ, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ త్రోబాల్ జిల్లా జట్టుకు క్రీడా దుస్తులు బహుకరణ



*కల్లూరు, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త*

ఉమ్మడి ఖమ్మం జిల్లా జూనియర్ త్రో బాల్ బాలబాలికల జిల్లా జట్లుకు టీఆర్ఎస్ యూత్ లీడర్ పోట్రు ప్రవీణ్ చేతుల మీదుగా రూ. 12 వేల విలువగల క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. తోపుడు బండి ఫౌండేషన్ అండ్ చైర్మన్ ఎస్‌కె. సాధిఖ్ అలీ క్రీడాకారులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం జి. మాధవరావు, పాఠశాల ఇంఛార్జి రమేష్, పిడి లక్ష్మీనరసయ్య, గర్ల్స్ టీం కోచ్ విజయకుమారి, మేనేజర్ త్రివేణి, త్రోబాల్ అసోసియేషన్ అధ్యక్షులు తల్లపురెడ్డి గౌతమ్‌రెడ్డి పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఆశీస్సులు ఇవ్వండి:కందాళ

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

ప్రజా సంక్షేమమే రాష్ట్ర టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని పాలేరు శాసనభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు అండదండలతో ఆశీస్సులు ఇవ్వాలని ఆయన చెప్పారు. గురువారం నేలకొండపల్లి మండలంలోని వివిద గ్రామాలలో ఆయన విస్తృతంగా పర్యటించారు. పైనంపల్లి, రాజారామ్‌పేట, చెరువుమాధారం, అజయ్‌తండా, భైరవునిపల్లి, తిరుమలాపురం తండా, కొత్తకొత్తూరు, నేలకొండపల్లి, గువ్వలగూడెం, ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం, కొరట్లగూడెం, అమ్మగూడెం, రాజేశ్వరపురం గ్రామాలలో నిరుపేద లబ్దిదారులకు మంజూరైన ఆసరా పెన్షన్‌ల ధృవపత్రాలు, గుర్తింపుకార్డులను ఆయన అందచేసారు. అలాగే, పైనంపల్లి గ్రామం నందు పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సూపర్‌మార్కెట్‌ను పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ప్రారంభించారు. పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్ధులకు నోట్‌బుక్స్‌ను ఆయన పంపిణీ చేసారు. పైనంపల్లి గ్రామంలో సిసిరోడ్ల నిర్మాణంకు





ఆయన శంఖుస్దాపన చేసారు. నేలకొండపల్లి గ్రామంలోని రైతు వేదిక నందు కందాళ ఉపేందరరెడ్డి లబ్దిదారులకు పెన్షన్‌ల ధృవపత్రాలను అందచేస్తున్న సందర్భంగా కాంగ్రేస్ పార్టీ ప్రజాప్రతినిధులను పట్టించుకోవడం లేదని నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య నిరసన వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, డిసిఎంస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, నేలకొండపల్లి మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల రైతుబంధు సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, వివిద గ్రామాల సర్పంచ్‌లు కోంద్రు విజయలక్ష్మి, కుండా ధనలక్ష్మి, భాణోత్ పార్వతి, తిరుమలాపురంతండా సర్పంచ్ భూక్య సీతమ్మ, వల్లాల రాధాకృష్ణ, రాయపూడి నవీన్, రేగూరి శ్రావణ్‌కుమార్, గండు సతీష్, చెరువుమాధారం, కొరట్లగూడెం, నేలకొండపల్లి, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్‌లు కనమర్లపూడి పుష్పలత, రేగూరి వాసవి, శీలం వెంకటలక్ష్మి, మేళ్ళచెరువు అరుణ, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, ఎంపివో శివ, మండల పశువైద్యాధికారి డాక్టర్ టి. సంజయరెడ్డి, మండల టిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, వంగవేటి నాగేశ్వరరావు, గొలుసు రవి, ఎండి.వాజిద్, కుండా శ్రీనివాసరావు, అనగాని నర్సింహారావు, భూక్య వెంకటేశ్వరరావు, వెన్నబోయిన శ్రీను, నంబూరి సత్యనారాయణ, భాణోత్ శంకర్, మేళ్ళచెరువు నాగేశ్వరరావు, కొండా కనకప్రసాదు తదితరులు పాల్గొన్నారు.




## 39వ రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె

*కూసుమంచి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

మండల తహాశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు చేస్తున్న సమ్మె 39వ రోజుకు చేరుకుంది. ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడంపై కూసుమంచి వీఆర్ఏలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘం మండల అధ్యక్షుడు దారా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొంతమంది వీఆర్ఏలు మనస్థాపంతో ఆత్మహత్యాయత్నాలు చేస్తున్నారని వీటన్నీటికీ ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి మాకు ఇచ్చిన హామీలైన పేస్కేలు, 55సంవత్సరంలో నిండిన విఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, అర్హత కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. మంగలితండా గ్రామ యువత, విద్యార్థులు బానోత్ సాయి, తేజావత్ రమేష్, వినోద్, శంకర్, వెంకటేష్, నరేష్‌లు సమ్మె శిబిరం వద్దకు వచ్చి వీఆర్ఏలు చేస్తున్న సమ్మెకు మద్దతు తెలిపి సంఘీభావాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోని విఆర్ఏలు అన్వర్, రమేష్, వీరబాబు, రవి, శ్రీను, కాంతారావు, భాగ్యనాదం, ఆనిల్, మైబూబి, విజయ, మరియమ్మ, మాధవి, సుగుణ, నరేష్, వెంకన్న, భూపతి, శ్రీను, బాబు హసీనా పాల్గొన్నారు.

# వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

*తిరుమలాయపాలెం, , ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పలు గ్రామాల్లో వాడ వాడల అలంకరించిన మండపాలలో గణనాథుడు కొలువుదీరాడు. గణనాధుడికి ఎంతో భక్తి శ్రద్దలతో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిండిప్రోలు తిరుమలాయపాలెం, కొక్కిరేణి, ఎర్రగడ్డ ,తాళ్ళచెరువు, బీరోలు , కాకరవాయి, బచ్చోడు,జూపేడ, సుబ్లేడు, హైదర్‌సాయిపేట, జల్లేపల్లి, పాతరపాడు,వేదుల చెరువు గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా మండపాలను అలంకరించారు. కొక్కిరేణి గ్రామంలో నవరాత్రి ఉత్సవాలు



భాగంగా వరసిద్ది వినాయకున్ని దర్శించుకున్న ఎంపిపి బోడ మంగీలాల్, మండల రైతుబంధు కన్వీనర్ చావ శివరామకృష్ణలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ మండల ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో పాడిపంటలతో సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వినాయకునివేడుకున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్దానిక సర్పంచ్ గంట నిర్మలకృష్ణ, ఎంపీటీసీ అంబేద్కర్, ఉప సర్పంచ్ సిరి గద్దె ఉపేందర్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్, గ్రామ శాఖ అద్యక్షులు కర్నాటి రాజేంద్రప్రసాద్, గ్రామ రైతు సంఘం అద్యక్షుడు గుగ్గిళ్ళ అశోక్, గద్దల వెంకటేశ్వర్లు, చావా సాంబయ్య, కర్నాటి శ్రీను, మైదం నాగేశ్వరరావు, దొడ్డి చలం, బొంద నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి




*కూసుమంచి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ యు.ఎస్.సి.సి. సంఘం ఆధ్వర్యంలో కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు గురువారం భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. సెప్టెంబర్ ఒకటిని పెన్షన్ విద్రోహదినంగా పాటిస్తూ ఉద్యోగ ఉపాధ్యాయులకు నష్టం కలిగిస్తున్న సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యు.ఎస్.సి.సి. జిల్లా నాయకులు మండవ నర్సయ్య, గంధసిరి మల్లయ్య, మండల నాయకులు దేవరకొండ రవికిరణ్, నల్లమల ప్రభాకర్, ఎం.రాణి, సౌభాగ్య, శ్రీనివాసరావు, రవికుమార్, బాబూరావు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు గీత బంధు అమలు చేయాలి



*తిరుమలాయపాలెం, ¯ప్రభాతవార్త :*

గీత కార్మికులు వృత్తినే నమ్ముకొని తెలంగాణ రాష్ట్రంలో ఎంతో మంది జీవిస్తున్నారని వారిని ప్రభుత్వం ఆర్ధికంగా ఆదుకోవాలని జిల్లా అద్యక్ష బోడపట్ల సుదర్శన్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో కల్లుగీత కార్మిక సంఘం మండల 3వ మహాసభ బొల్లికొండ మల్లయ్య అద్యక్షతన గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా అద్యక్ష బోడపట్ల సుదర్శన్‌గౌడ్ హాజరై మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికుల శ్రేయస్ కొరకు మన సంఘంఆవిర్భావం 1957 నుంచి నేటి వరకు గీత కార్మికుల సమస్యలకై అనేక పోరాటాలు చేస్తున్న సంఘం కల్లుగీత కార్మిక సంఘం అన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న గీత కార్మికులందరికి రూ. 5వేలు పెన్షన్ ఇవ్వాలని, గీత కార్మికులందరికి ఉచితంగా ద్విచక్ర వాహనాలు, గీత కార్మిక నిరుద్యోగులందరికి గీతన్నబందు రూ. 10లోలు ఇవ్వాలని అన్నారు. 560జీవో ప్రకారం తాళ్ళు, ఈదులు, గిరక తాళ్లు, ఖర్జూర తాళ్ళ పెంపకానికి ప్రభుత్వ భూమి 5ఎకరాల భూమి ఇవ్వాలని ప్రభుత్వ భూమి లేని పక్షంలో ప్రభుత్వమే కొనివ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్నఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ మహాసభలో నూతన మండల అద్యక్ష కార్యదర్శులుగా చావగాని ఉపేందర్, కొత్త వెంకట్‌గౌడ్, గౌరవాద్యక్షులుగా కాంపాటి బాబురావుగౌడ్‌తో పాటు మరో 16మందిని నూతన మండల కమిటీని మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కార్యక్రమంలో చామకూరి శ్రీనివాస్, అనంతల శ్రీరాములు, సొసైటీ వెంకటేశ్వర్లు, కనకటి లక్ష్మయ్య, గంధసిరి ఉపేందర్, పుల్లెంల వెంకన్న, చామకూరి మల్లయ్య,కొత్త సైదులు, వేముల యాదగిరి, కొమరం మల్లయ్య, సురిగి ఎల్లయ్య, మక్కా రవీందర్, రాజయ్య, నాగయ్య, తిరుపతయ్య, హనుమంతు, మల్లారపు శ్రీధర్, బిక్షం, బోడపట్ల సతీష్‌గౌడ్, గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాల

*ముదిగొండ, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :*

ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్ధులు మంగళవారం వెలువడిన అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లా ర్యాంక్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ వాసిరెడ్డి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు మొదటి వారంలో జరిగినటువంటి సప్లమెంటరీ పరీక్షలలో ఇంప్రూవ్మెంట్‌కి రాసిన ఎంపీసీ విద్యార్థిని గంటల ఈశ్వరి 464/470(98.72శాతం). మార్కులుగా జిల్లా స్దాయి ర్యాంకు సాధించింది. యోగానంద్ 463/470(98.5శాతం)మార్కులు సాధించి ఎంపీసీ ద్వితీయ స్దానంలో నిలిచాడు. బైపీసీ గ్రూప్ నుండి మునుగంటిసాయి 427/440 (97శాతం),రాయబారపు స్రవంతి బైపీసీ 426/440, పందిరి ఆనంద్‌కుమార్ బైపీసీ 426/440,సందీప్ కుమార్ 423/440 మార్కులు సాధించి విజేతలుగా నలిచారు. ఇంటర్ సెకండీయర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ రాసిన 34మంది విద్యార్థులలో 33 (97శాతం)మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా ప్రథమ సంవత్సరం పరీక్ష రాసిన విద్యార్థులు 41మందిలో 37మంది (90శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు.





## పంటల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలి

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

పంటల నమోదును త్వరితగతిన పూర్తి చేయాలని కూసుమంచి ఏడిఏ ఎస్.విజయచంద్ర అన్నారు. గురువారంఏఇవోలతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రతి సర్వే నెంబర్‌ను ఏఇవోలు సందర్శించి పంటల వివరాలను పక్కాగా నమోదు చేయాలని ఆయన చెప్పారు. పిఎం కిసాన్ పథకంలో ఇ-కేవైసికి రైతులు ఆధార్ నెంబర్ లింక్ చేసుకోనట్లయితే 12వ విడత పిఎం కిసాన్ డబ్బులు జమకావని చెప్పారు. అందువలన రైతులు ఇ-కేవైసికి ఆధార్ నెంబర్ లింక్ చేయించుకోవాలని చెప్పారు. మండలంలో దాదాపు 2100 మంది రైతులు ఇ-కేవైసి చేసుకోలేదని, వారిని కూడా త్వరితగతిన ఇ-కేవైసి చేయించాలన్నారు.. అనంతరం, గువ్వలగూడెంలో పంటల నమోదును పరిశీలించి రైతులతో మాట్లాడారు.

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ధర్నా

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త:*

సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ పిఆర్‌టియు టిఎస్ నేలకొండపల్లి మండల కమిటి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు గురువారం స్దానిక మండల వనరుల కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. అంతకు ముందు అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు సెప్టెంబర్ ఒకటవ తేదీని విద్రోహదినంగా పాటిస్తూ నల్లబ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. అనంతరం స్దానిక మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద డిటి ఇమ్రాన్‌కు వారు వినతిపత్రంను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పిఆర్‌టియు టిఎస్ అధ్యక్షుడు టి.రత్నకుమార్, ప్రధాన కార్యదర్శి టి.రమేష్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మట్టి గణపతుల్ని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

## ఖమ్మం సి.ఎం.ఆర్ షాపింగ్‌మాల్ 116కిలోల లడ్డూ ప్రసాదం బహుకరణ

కార్పొరేషన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త





మట్టిగణపతులను పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం నినాదాలతో కూడిన ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించి వేలాది మంది భక్తులకు ఉచితంగా మట్టిగణపతుల్ని అందించి భక్తిపారవశ్యం చాటుకున్నారు. ఖమ ్మం, బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన శ్రీశివాలయం సెంటర్ మట్టిగణపతి ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన 27 అడుగుల కాలసర్ప గణపతికి వైరారోడ్డు ఖమ్మంలో నూతనంగా ప్రారంభం కానున్న సి.ఎం.ఆర్ షాపింగ్‌మాల్ వారు తాపేశ్వరం సురుచి ఫుడ్స్ వారిచే ప్రత్యేకంగా తయారు చేయించిన 116 కిలోల లడ్డూ ప్రసాదంను ఖమ్మ ంలో మొట్టమొదటిసారిగా అందించారు. గణపతి మండపానికి కావాల్సిన ప్రచార సామాగ్రిని కూడా అందించారు. ఈ లడ్డూ ప్రసాదమును ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ జెండా ఊపి ఊరేగింపును ప్రారంభించి అనంతరం ఉత్సవ కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు సాయికిరణ్, రాకేష్, శివ, సైదారావు, పృథ్వీ, గోపి, సి.ఎం.ఆర్ పబ్లిసిటీ సిబ్బంది పాల్గొన్నారు.





# ధరణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ అనుదీప్



కొత్తగూడెం, సెప్టెంబర్ 1 - ప్రభాతవార్త:

ధరణిలో వచ్చిన ధరఖాస్తులు పరిష్కారానికి తహసీల్దార్లు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధరణి, సీప భూములు, బృహత్‌పల్లె ప్రకృతి వనాలకు భూమి కేటాయింపు, ఆర్ఓఎఫ్ఆర్, ఓటారు ఆధార్ కార్డు ప్రక్రియ, జీవో 76, 59, మీ సేవా కేంద్రాల ద్వారా ధృవీకరణ పత్రాలు జారీ తదితర అంశాలపై రెవెన్యూ, అటవీ, ఇరిగేషన్, రోడ్లుభవనాలు శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ధరణిలో వచ్చిన పెండింగ్ ధరఖాస్తుల పరిష్కారానికి చొరవ చూపాలని, పెండింగ్ ఉంచవద్దని అన్నారు. అటవీ, రెవెన్యూ శాఖల పరిధిలో ఉన్న భూ సమస్యలు పరిష్కారానికి సర్వే నంబర్లు వారీగా వివరాలు సిద్ధం చేయాలని అన్నారు. ఓటరు ఆధార్‌కార్డు నమోదు ప్రక్రియ గురించి ప్రస్తావిస్తూ ఓటరు ఓబితా ప్రమాణీకరణ ఉద్దేశం కోసం ఎన్నికల సంఘం ఆధార్ కార్డు నమోదు ప్రక్రియ గురించి ప్రస్తావిస్తూ ఓటరు జాబితా ప్రమాణీకరణ ఉద్దేశం కోసం ఎన్నికల సంఘం ఆధార్ సమాచార సేకరణ చేపట్టినట్లు చెప్పారు. భోగస్ ఓట్లు తొలగింపు తదితర అంశ్యాలపై పక్కాగా ఓటరు జాబితా ఉండేందుకు ఆధార్ నమోదు ప్రక్రియ జరుగుతున్నట్లు ఆయన వివరించారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ సీఈ వెంకటేశ్వర్‌రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ఈఈ భీమ్లా, డీఆర్వో అశోక్ చక్రవర్తి, ఆర్డీవో స్వర్ణలత పాల్గొన్నారు.

# నవ రాత్రుల శోభ

## -కొలువుదీరిన బొజ్జ గణపయ్యలు
## -అత్యం భక్తి శ్రద్ధలతో విఘ్నేశ్వరనికి పూజలు
## - మణుగూరులో ప్రభుత్వ విప్ రేగా వినాయకునికి ప్రత్యేక పూజలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్01:



మండలంలో వినాయకచవితి పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సందులోనూ లంబోదరులు చలువ పందిళ్లలో కొలువుదీరారు. దీంతో మండలంలో వినాయక నవరాత్రుల బుధవారం ఘనంగా ప్రారంభంకాగా అన్ని గ్రామాల్లో వినాయక చవితి పండుగ శోభ సంతరించుకుంది. మణుగూరు పట్టణంలో వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు నవ రాత్రులను ప్రారంభించి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని సమితిసింగారం గ్రామంలో పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు వినాయక మండపాల్లో వినాయక చవితి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండలంతో పాటు మణుగూరు మున్సిపాలిటీలో సుమారు 125 లకుపైగా విగ్రహాలు ఏర్పాటు చేసి ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



# ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్

ఖమ్మం ప్రభాతవార్త సెప్టెంబర్ 1

ప్రభుత్వ పాఠవాలల్లో విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్ ఉపాధ్యాయులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ నగరంలోని స్తంభానినగర్‌లో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. విద్యార్థుల హాజరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, గౌర్హాజరు విద్యార్థుల ఇండ్లకు వెళ్లి గైర్హాజరుకు కారణాలు తెలుసుకోవాలని, చదువు ప్రాముఖ్యతపై వారి





తల్లిదండ్రులకు అవగాహన కల్పించి చైతన్యం తేవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, నాణ్యమైన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు యూనిఫామ్, మధ్యాహ్న భోజనం ఉంటుందని ఆయన తెలిపారు. పాఠశాలలో 6గురు ఉపాధ్యాయులు ఉన్నట్లు, ప్రతిరోజు తప్పక 4గురు ఉపాధ్యాయులు విధుల్లో ఉండాలని, ఇద్దరికంటే ఎక్కువ సెలవులు మంజూరు చేయకూడదని కలెక్టర్ అన్నారు. పాఠ్యపుస్తకాల మేరకు బోధన చేయాలని, పిల్లలకు త్వరగా అర్థమయ్యేలా బోధన ఉండాలని అన్నారు. జిల్లా విద్యాశాఖచే చేపడుతున్న మౌఖిక పరీక్షల సరళిని కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు ఎంతమేర జవాబులు చెపుతున్నది కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో విద్యార్థులతో మమేకమై వారిని ప్రశ్నలు అడుగుతూ జవాబులు రాబడుతూ ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. 1వ తరగతి విద్యార్థులకు రాయడం, చదవడంతో పాటు సంఖ్యలు, రంగులు తెలిసేలా బోధన చేయాలన్నారు. రూ. 11. 4లక్షల అంచనాలతో పాఠశాలలో మన బస్తీ - మన బడి కార్యక్రమం క్రింద చేపట్టిన పనుల పురోగతిని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో విద్యుదీకరణ, త్రాగునీరు, టాయిలెట్, ప్రహరీగోడ, మైనర్, మేజర్ పనుల పురోగతిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. విద్యుద్దీకరణ పనులు వెంటనే పూర్తిచేసి, వెలుతురు, గాలి అందించాలని ఆయన తెలిపారు. పనుల్లో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సి.హెచ్.వెంకటనారాయణ, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, మున్సిపల్ ఇ.ఇ. కృష్ణలాల్, డి.ఇ. ధరణీకుమార్, ఎంఈవో ఎం.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



# వినాయక చవితి వేడుకలలో పాల్గొన్న నగర మేయర్

కార్పొరేషన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

స్థానిక 32వ డివిజన్ వాసవి నగర్ నందు మహేశ్వరి టవర్స్ కమిటీ సభ్యులు ఎనిమిదవ వార్షికోత్సవం సందర్భంగా ప్రతిష్టించిన వినాయక మండపంలో గురువారం పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని వినాయకచవితి పండుగను పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని



గణనాథుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో సుగ్గుల ఈశ్వరి లింగం, కోసూరి రమేష్‌గౌడ్, మహేశ్వరి టవర్స్ అధ్యక్షులు మానేపల్లి నగేష్; కార్యదర్శి వెంపటి జగదీష్, అర్వపల్లి రమేష్, పెద్ది హిమౌత్, నాళ్ల శంకర్‌రావు, వి.వి. సుబ్బారావు, సముద్రాల వెంకటరమణ, వందనపు జగన్నాథం, కేస రమేష్, నూనె జగన్, పసుమర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.